PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 336 | విజయవాడ, మంగళవారం 9 జులై 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 9 July 2024 | Rs

లెఫ్ట్ చారిత్రక విజయం

- ఫ్రెంచ్ పార్లమెంటులో అతిపెద్ద కూటమిగా ఆవిర్భావం
- మితవాద లీపెన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

5

జ్యోతి, అంకితకు ఒలింపిక్ బెర్త్‌లు

- తాజా ర్యాంకింగ్స్ ఆధారంగా పారిస్‌కు..

10

జిల్లా ఇసుక కమిటీలు

- ఛైర్మన్‌గా కలెక్టర్
- పాత విధానం రద్దు... తాత్కాలిక యంత్రాంగం ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇసుక తవ్వకాల కోసం జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కమిటీలకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎక్కడ తవ్వకాలు జరపాలి? ఎంత మేరకు తవ్వకాలు చేయాలన్నది ఈ కమిటీలు నిర్ణయిస్తాయి. ఈ కమిటీల్లో జిల్లా ఎస్‌పి, జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిఒఎంఎస్ 43ను జారీ చేసింది. మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎన్ యువరాజ్ జారీచేసిన ఉత్తర్వుల్లో గత ప్రభుత్వం రూపొందించిన 2019, 2021 ఇసుకవిధానాన్ని రద్దు చేస్తున్నట్లు, 2024వ సంవత్సరపు నూతన విధానాన్ని ఖరారు చేసేంతవరకు తాత్కాలిక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణరంగంలోని వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాల్లోని ఇప్పుడున్న స్టాక్ పాయింట్లన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని ఆ కమిటీలకు సూచించింది. రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లలో 49 లక్షల మెట్రిక్ టన్నులదాకా ఇసుక అందుబాటులో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డిసిల్టేషన్ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసిల్టేషన్ ఎక్కడెక్కడా చేపట్టాలనేది జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయిస్తాయని, ఇసుల లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ధారించే బాధ్యత కూడా జిల్లా కమిటీలకే ఉంటుందని పేర్కొంది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీల చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారానే జరపాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి రోజుకు 20 మెట్రిక్ టన్నుల ఇసుకను మించి తీసుకోవడానికి వీలులేదు. అవసరానికి మించి ఇసుక నిల్వ వుంచుకున్నా, ఇసుకను తిరిగి విక్రయించినా, ఇతర రాష్ట్రాలకు తరలించినా కఠిన చర్యలు ఉంటాయని, భవన నిర్మాణానికి మినహా ఉచిత ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపింది.

అక్రమ రవాణా చేస్తే భారీగా జరిమానాలు

ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా జరిమానాలు తప్పవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ట్రాక్టర్‌లకు మొదటిసారి అయితే రూ 10వేలు, రెండోసారి పట్టుబడితే రూ 20వేలు జరిమానాను విధించారు. అలాగే లారికి మొదటి సారి అయితే 25వేలు, రెండోసారి అయితే రూ 50వేలు, 10 టైర్ల లారీకి మొదటిసారి రూ 50వేలు, రెండోసారికి రూ ఒక లక్షను విధించారు. అలాగే ఇసుకను తవ్వే యంత్రాలకు అయితే మొదటిసారికి రూ 50వేలు, రెండోసారికి లక్ష రూపాయల జరిమానాలను పెట్టారు. అలాగే ఎద్దుల బండితో అక్రమ రవాణాకు సహకరించినా మొదటిసారికి రూ 2వేలు, రెండోసారికి రూ 5వేలు జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు.

ఆశయాలు కొనసాగించేవారే

నిజమైన వారసులు

- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సభలో రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలోని ఆ మూడు పార్టీలు మోడీ పక్షమే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించేవారే నిజమైన వారసులని, ఆయన పేరుతో వ్యాపారాలు చేసే వారు కాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పిసిసి ఆధ్వర్యంలో మంగళగిరి సికె కన్వెన్షన్ హాలులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల సభ సోమవారం జరిగింది. ఈ సభకు సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్‌ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు షర్మిల కృషి చేస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులైనంత మాత్రాన వారసత్వం రాదని, ఆయన ఆశయాలకు కట్టుబడి ఉన్నవారికే ఆ వారసత్వం దక్కుతుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడేందుకు తాము అండగా నిలబడతామని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉంది బిజెపి ప్రభుత్వమేనని చెప్పారు. బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అని చెప్పారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకల సభలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, షర్మిల తదితరులు

రాష్ట్రంలోని ఆ మూడు పార్టీలు మోడీ పక్షమేనని తెలుగుదేశం, జనసేన, వైసిపిలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కొంత మంది వ్యక్తుల గొప్పతనం వారు ఉన్నప్పుడు తెలియదని, మరణించిన తర్వాత వారు లేని లోటు కనబడుతుందన్నారు. వైఎస్ మరణించి 15 సంవత్సరాలైనప్పటికీ నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. 2029లో కేంద్రంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో సిఎంగా వైఎస్ షర్మిల అవుతారని, అంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కలిసి పనిచేయాలన్నారు. కడపలో ఉప ఎన్నికలు వస్తాయని మీడియాలో కథనాలు వస్తున్నాయని, ఒక వేళ వస్తే తాను బాధ్యత తీసుకుని ఊరూరా తిరిగి జెండా మోస్తానని చెప్పారు.

పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్‌ఆర్ వారసుడని చెప్పుకునే వారు బిజెపితో అంటకాగుతున్నారని, తెరవెనుక పొత్తులు పెట్టుకుని వైఎస్‌ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి అని వైఎస్‌ఆర్ బలంగా నమ్మారన్నారు. బిజెపిని మతతత్వ పార్టీగా భావించి జీవితకాలమంతా వ్యతిరేకించారని చెప్పారు. జోడో యాత్రకు వైఎస్‌ఆర్ పాదయాత్ర స్ఫూర్తి అని రాహుల్ చెప్పడం తనకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు మిగతా 2లో

ఘనంగా

వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

- తల్లితో కలిసి వేర్వేరుగా నివాళులర్పించిన జగన్, షర్మిల

6

113 కొత్త వైద్య కళాశాలలు

- యుపికి అత్యధికంగా 22 కాలేజీలు
- తెలంగాణకు 11, ఏపీకి ఏడు

న్యూఢిల్లీ : జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) నుంచి 113 కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతి లభించింది. ఉత్తర ప్రదేశ్ అత్యధిక సంఖ్యలో 22 కాలేజీలకు గ్రీన్ సిగ్నల్ పొందిందని సంబంధిత అధికారులు వెల్లడించారు. మహారాష్ట్ర (14), రాజస్థాన్ (12), తెలంగాణ (11), పశ్చిమ బెంగాల్ (8), మధ్యప్రదేశ్ (7), ఆంధ్రప్రదేశ్ (7), కర్ణాటక (5), తమిళనాడు (5), కేరళ (2), ఉత్తరాఖండ్‌లో మూడు కొత్త మెడికల్ కాలేజీలు రానున్నాయి. ఒడిశా, గుజరాత్‌లకు రెండు మెడికల్ కాలేజీల చొప్పున వస్తాయి. హర్యానా, ఢిల్లీ, అసోం, పంజాబ్, సిక్కిం, త్రిపురల్లో ఒక్కో మెడికల్ కాలేజీ చొప్పున ఏర్పాటుకు అనుమతి లభించింది.

కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలంటూ

'అల్ట్రాటెక్' ముట్టడి

- బూదవాడ గ్రామస్తులపై పోలీసుల లాఠీఛార్జి
- 26 మందికి గాయాలు

ప్రజాశక్తి- జగ్గయ్యపేట

అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామస్తులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ ఫ్యాక్టరీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికులకు న్యాయం చేయాలని, నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఫ్యాక్టరీని ముట్టడించారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, తమ గ్రామానికి చెందిన ఒక కార్మికుడు మృతి చెందారని, 15 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లైమ్ స్టోన్, ఐరన్ ఓర్, రెడ్ సాయిడ్ మిశ్రమం సరఫరా అవుతున్న పైపులైన్ రెండు నెలలుగా లీక్ అవుతోందని, రక్షణ చర్యలు తీసుకోవాలని కార్మికులు పలు దఫాలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా

ఫ్యాక్టరీ వద్ద ఆందోళనకు దిగిన కార్మికులు, గ్రామస్తులు

పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు., దీనికి యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ మెయిన్ గేటును నెట్టేసి కొంతమంది లోపలికి ప్రవేశించారు. విజయవాడ డిసిపి కె.శ్రీనివాసరావు, నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఒక్కసారిగా గ్రామస్తులపై విరుచుకుపడి దొరికిన వారిని దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. దీంతో, 26 మందికి గాయాలయ్యాయి. ఇద్దరికి చేతి వేళ్లు విరిగాయి. ఒకరికి చెయ్యి విరిగింది. గాయపడిన వారిలో కొందరు తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువు మండలం దొండపాడు గ్రామ సమీపంలోని ప్రియా సిమెంట్ ఫ్యాక్టరీ ఆస్పత్రిలోనూ, మరికొందరు జగ్గయ్యపేటలోని ప్రభుత్వ, ప్రయివేట్ మిగతా 2లో

లీకేజీ నిజం!

- ఎలా? ఎంతమందికి చేరిందన్నదే తేల్చాలి
- 11కల్లా నివేదిక ఇవ్వండి
- సిబిఐని ఆదేశించిన సుప్రీం
- ఆ తరువాతే మళ్లీ పరీక్షపై నిర్ణయం

న్యూఢిల్లీ : మే 5వ తేదీన నిర్వహించిన నీట్ యుజి పరీక్షలో ప్రశ్నాపత్నం లీకవడం వాస్తవమేనని సుప్రీంకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. ఈ లీక్ అయిన ప్రశ్నాపత్రం ఎంతమందికి చేరిందన్నది నిర్ధారించుకోగలిగితేనే తిరిగి పరీక్ష నిర్వహించాలా? వద్దా? అనేది నిర్ణయించగలుగుతామని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. లీక్ అయిన పేపర్‌ను సోషల్‌మీడియాలో పోస్టు చేసినట్లైతే దావానలంలా అది వ్యాపిస్తుందన్నారు. దర్యాప్తు ఎంతవరకు పూర్తయిందో తెలియజేసేలా నివేదికను అందజేయాల్సిందిగా సిబిఐని ఆదేశించారు. తదుపరి విచారణ జరిగే 11వ తేదీ నాటికి ఈ నివేదిక సిద్ధం కావాలన్నారు. లీక్ జరిగిన తీరుపై సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా ఈ పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ని ఆదేశించారు. లీక్ అయిన సమయానికి, పరీక్ష జరిగిన సమాయానికి మధ్య గల తేడా ఎంత అనేది కూడా వెల్లడించాలన్నారు. ఈ లీక్‌వల్ల పరీక్ష పవిత్రత దెబ్బతిందంటూ కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల పవిత్రతకు హామీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. వివిధ విభాగాలకు చెందిన నిపుణులతో ఒక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అవసరమని పేర్కొంది. ఒకవేళ కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేసి వుంటే పూర్తి వివరాలను కోర్టుకు అందజేయాలని కోరింది. ఆ కమిటీ తన కార్యకలాపాలతో ముందుకు సాగాలా లేక కమిటీలో మార్పులు ఏమైనా చేయాలా? అనేది తాము సూచిస్తామని చంద్రచూడ్ తన ఉత్తర్వుల్లో పేర్కొనాన్రు. పేపర్ లీక్ అయిన నగరాలు, కేంద్రాలను ఎన్‌టిఎ గుర్తించాలని ఆదేశించారు. ఇప్పటివరకు దీనివల్ల ఎవరు, ఎంతమంది లబ్ధి పొందారో గుర్తించడానికి తీసుకున్న చర్యలు వెల్లడించాలన్నారు. ఒకవేళ పేపర్ లీక్ వల్ల మొత్తంగా ఈ ప్రక్రియ ప్రభావితమైతే మళ్లీ పరీక్ష నిర్వహించడం అవసరపడవచ్చని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. పేపర్ లీక్‌కు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్‌లను వివరంగా పరిశీలించాల్సి వుందన్నారు. ఈ లీక్ కూడా వ్యవస్థాగతంగా జరిగిందా? లేదా? అని నిర్ధారించుకోవడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా విశ్లేషణాత్మక డేటా వుందా? లేదా? అని ప్రశ్నించారు. గత నాలుగేళ్లలో కేవలం ఏడుగురు అభ్యర్థులు పూర్తి స్కోర్ మిగతా 5లో

అక్టోబరు 3 నుంచి టెట్

కొత్త షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) అక్టోబరు 3 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 5 నుంచి 20 వరకు టెట్ నిర్వహించేందుకు తొలుత పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసినా, అభ్యర్థుల కోరిక మేరకు ఈ ప్రక్రియను వాయిదా వేస్తూ రాష్ట్రప్రభుత్వం సోమవారం కొత్త షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జిఓ 284ను విడుదల చేశారు. జులై 3 నుంచి ప్రారంభమైన ఫీజు చెల్లింపు, దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు 3 వరకు ఉంటుంది. మాక్‌టెస్ట్‌లు సెప్టెంబరు 19న ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయి. సెప్టెంబరు 22 నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పేపర్ 1-ఎ, 1-బి, పేపర్-2 ఎ, 2-బి పరీక్షలు అక్టోబరు 3 నుంచి 20 వరకు రెండు సెషన్స్‌లో జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు రెండో సెషన్ ఉంటుంది. అక్టోబరు 4న పరీక్ష ప్రాథమిక 'కీ' విడుదల చేసి, 5 నుంచి అభ్యంతరాలను స్వీకరించి, 27న తుది 'కీ' విడుదల చేస్తారు. నవంబరు 2న తుది ఫలితాలను ప్రకటిస్తారు.

మొయిరాంగ్‌లోని పుబాలా హైస్కూల్ సహాయక శిబిరంలో వినతులు స్వీకరిస్తున్న రాహుల్‌గాంధీ

మణిపూర్ ప్రజల మొర ఆలకించండి

- మోడీకి రాహుల్ సూచన
- పునరావాస కేంద్రాలను సందర్శించిన ప్రతిపక్ష నేత

సిల్చార్ : 'ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మణిపూర్ సందర్శించి, ఇక్కడి ప్రజల మొరను ఆలకించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కోరారు. మణిపూర్‌లో హింసాకాండ వల్ల జిరిబామ్, చురచాంద్‌పూర్ జిల్లాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో కొన్ని నెలలుగా తలదాచుకుంటున్న బాధితులను ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ దేశం గర్వించదగ్గ రాష్ట్రమని, ప్రధాని ఇక్కడికి రావడం చాలా ముఖ్యమని అన్నారు. ఒకటి రెండు రోజులు ప్రధాని కేటాయించి, మణిపూర్ ప్రజల మొర ఆలకిస్తే అది వారికి ఉపశమనం కలుగుతుందని చెప్పారు. ఇక్కడ పరిస్థితిని మెరుగుపరిచే ఎటువంటి మిగతా 5లో

బల పరీక్షలో

నెగ్గిన సోరెన్

రాంచీ : జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం నెగ్గింది. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) నేతృత్వంలోని 45 మంది ఎమ్మెల్యేలు విశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. ఓటింగ్‌కు ముందే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేయడంతో, వ్యతిరేకంగా ఒక్క ఓటూ పడలేదు విశ్వాస తీర్మానాన్ని సోరెన్ ప్రవేశపెట్టిన అనంతరం దీనిపై సభలోచర్చ జరిగింది. ఈ చర్చలో ఆయన మాట్లాడుతూ కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి పెద్దయెత్తున దుర్వినియోగపరుస్తోందని విమర్శించారు. బిజెపి సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వెల్‌లోకి దూసుకొచ్చారు. చర్చలో మాజీ సిఎం చంపయీ సోరెన్, ప్రతిపక్ష నేత అమర్ కుమార్ బౌరీ తదితరులు మాట్లాడారు. అనంతరం ఓటింగ్ నిర్వహించారు. విశ్వాస పరీక్షలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం నెగ్గినట్లు స్పీకర్ రబీంద్రనాథ్ మహతో ప్రకటించారు.

నెతన్యాహూ తప్పుకో!

- తక్షణమే కాల్పుల విరమణ
- గర్జించిన ఇజ్రాయిలీయులు
- దేశవ్యాపితంగా రహదారుల దిగ్బంధనం

జెరూసలేం : గాజాలో ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించి ఆదివారానికి తొమ్మిది మాసాలు గడిచిన నేపథ్యంలో యుద్ధోన్మాది నెతన్యాహు ప్రధాని పదవి నుంచి తప్పుకోవాలని, తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని, హమాస్ చెరలో వున్న బందీలను విడిపించాలని కోరుతూ ఇజ్రాయిలీలు దేశవ్యాప్తంగా ఆదివారం రహదారులను దిగ్బంధించారు. ఒప్పందం కుదర్చడానికి అంతర్జాతీయ మధ్యవర్తులు కృషి చేస్తున్న తరుణంలో ఈ ప్రదర్శనలు చోటు చేసుకున్నాయి. శాంతి చర్చలకు ఒక వైపు సిద్ధమంటూనే, మరో వైపు తాను కుదుర్చుకునే ఏ ఒప్పందమైనా హమాస్ పై దాడుల కొనసాగించేందుకు అనుమతించేలా ఉండాలని నెతన్యాహు అన్నారు.గత అక్టోబరులో హమాస్ దాడి ప్రారంభించిన సమయమైన ఉదయం 6.29గంటలకే ఆదివారం నిరసనలు, ఆందోళనలు

టెలి అవీవ్‌లో జెండాలు చూపుతూ ఆందోళన చేస్తున్న ఇజ్రాయిలీలు

ప్రారంభమయ్యాయి. ప్రధాన రహదారులను దిగ్బంధించారు. ఇజ్రాయిల్ ఎంపీల ఇళ్ల వెలుపల ప్రదర్శనలు నిర్వహించారు. ఇజ్రాయిల్ వైపు మరణించిన, కిడ్నాప్‌కు గురైన వారికి గుర్తుగా 1500 నలుపు, పసుపు బెలూన్లు గాజాతో గల సరిహద్దు సమీపంలో ఆందోళనకారులు ఎగురవేశారు. బందీల విడుదల ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకు వంద మందికి పైగా బందీలు విడుదలయ్యారు. ఇంకా 120మంది వరకు హమాస్ చెరలో వున్నారు. బందీల విడుదల ఒప్పందంలో భాగంగా దాడులకు కాస్త విరామం ఇవ్వడమే తప్ప పూర్తిగా నిలిపివేసేది లేదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు.

కొనసాగుతున్న నరమేధం

- గాజాలో 24గంటల్లో 40మంది మృతి

5

‘జల్ జీవన్’ కొందరికే...!

- గ్రామీణ ప్రజానీకానికి అందని రక్షిత నీరు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గ్రామీణ ప్రాంతాల్లో అన్ని కుటుంబాలకూ రక్షిత తాగునీరు ఇవ్వాలన్న ప్రణాళిక ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన ఈ పథకం కొందరికే పరిమితమైంది. 2019లో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 95.44 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా నీటిని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఐదేళ్లలో కేవలం 39 శాతం ఇళ్లకు నీటిని అందించినట్లు అధికారులు చెబుతున్నారు. అదికూడా క్షేత్రస్థాయిలో ఏ మేరకు అమలు జరిగిందో సందేహమే!

చేసిన ఖర్చు 4128 కోట్లే

2019 నుంచి అమలులోకి వచ్చిన ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు ఖర్చు చేసింది కేవలం 4,128 కోట్లు మాత్రమే. ఈ నిధుల ద్వారా 23,094 పనులను పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అంటే ఏడాదికి 800 కోట్ల వరకు మాత్రమే ఖర్చు చేసినట్లు తేలగా, మరో రెండేళ్లలో26 వేల కోట్లకుపైగా ఖర్చు చేసి, నూరు శాతం లక్ష్యాలను సాధిస్తామని చెబుతున్నారు.

నీటి లభ్యత ఎలా

ప్రస్తుత నీటి లభ్యత, భవిష్యత్తులో కావాల్సిన నీటి అవసరాలను అధ్యయనం చేస్తే పథకం అమలు కష్టమేనని అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర జనాభాకు రోజువారీగా 2,388 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా ఉండగా, అదే 2030 నాటికి ఏకంగా 3,104 మిలియన్ లీటర్లు అవసరమవుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే 2047 నాటికి ఈ డిమాండ్ 4,411 మిలియన్ లీటర్లకు చేరుకుంటుందని చెబుతున్నారు.. జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోతుండడం, కొత్త నీటి పథకాలు సిద్ధం కాకపోవడం వల్ల కొత్త నీటి వనరుల గుర్తింపు కూడా కష్టంగా ఉంటుందని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అందుకే 2030 నాటికి 3,104 మిలియన్ లీటర్ల నీటి డిమాండ్ సాధన కష్టంగానే ఉంటుందని వారంటున్నారు.

70 శాతం సాధించారట!

అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుండి పథకంలో భాగంగా 39శాతం ఇళ్లకుమాత్రమే నీటి సరఫరాచేస్తున్నారు. అయితే, గతంలో వివిధ పథకాల ద్వారా సాధించినది కూడా కలుపుకుని 70శాతం లక్ష్యాని చేరుకున్నట్లు కేంద్రం చెబుతోంది. 2026 మార్చి నాటికి మరో 25 శాతం లక్ష్యాన్ని అందుకోవాలని నిర్ణయించారు.

గ్రామంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

వేప చెట్టు ఎండిందని ఊరంతా వలస..!

- అల్లూరి గిరిజన కాలనీలో ఘటన
- తాంత్రికులను ఆశ్రయించొద్దు : జెవివి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి

తాము గ్రామదేవతగా పూజించే వేపచెట్టు ఎండిపోవడం వల్లే ఊళ్లో డయేరియా వ్యాపించిందని గ్రామస్తులు భయంతో కొంతమంది వలసబాట పట్టారు. మరికొంతమంది తాంత్రికులను ఆశ్రయించి పూజలు చేయిస్తూ డబ్బు గుల్ల చేసుకుంటున్నారు. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం గుండేలిగుంట పంచాయతీ అల్లూరి సీతారామరాజు గిరిజన కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోమవారం జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు వీటిపై అవగాహన కల్పించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. అల్లూరి సీతారామరాజు కాలనీలో దాదాపు 40 గిరిజన కుటుంబాలున్నాయి. గ్రామ నడిబొడ్డున ఉన్న వేపచెట్టే వారి గ్రామదేవత. వేపచెట్టు పచ్చగా ఉంటే గ్రామం ప్రశాంతంగా ఉంటుందనేది వారి నమ్మకం. అయితే ఇటీవల కొన్ని నెలలుగా ఆ వేపచెట్టు ఎండిపోతూ కనిపించింది. ఇటీవల పలువురికి డయేరియా సోకడంతో వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల పాలయ్యారు. వేపచెట్టు ఎండిపోవడం వల్లే ఇలా జరిగిందని భూతవైద్యులు సైతం ప్రచారం చేయడంతో భయపడిన కొన్ని కుటుంబాలవారు బంధువుల ఇళ్లకు వలస బాట పట్టారు. ఇంకొన్ని కుటుంబాల వారు భూతవైద్యుల చుట్టూ తిరుగుతూ చేతి చమురు వదిలించుకుంటున్నారు. మూఢన మ్మకాలతో గిరిజనులంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వణికిపోతున్నా అధికార యంత్రాంగం ఏమాత్రమూ స్పందించకపోవడం గమనార్హం. ఈ కాలనీని జనవిజ్ఞాన వేదిక నాయకులు మునీశ్వరరెడ్డి, చెంచయ్యలు సందర్శించి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కలుషిత నీటి వల్ల అతిసార ప్రబలి ఆస్పత్రుల పాలయ్యారని, దీర్ఘకాలిక రోగాలతో కొందరు మరణించారని కాలనీవాసులకు వివరించారు. భూతవైద్యులకు డబ్బులు ధారబోయ వద్దని అవగాహన కల్పించారు. రూట్ వైరస్ కారణంగా వేప చెట్లు చనిపోతుండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

రైతు బజార్లలో తక్కువ ధరకు కందిపప్పు, బియ్యం

- 11 నుంచి ప్రత్యేక కౌంటర్లు
- నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిత్యావసర వస్తువులైన కందిపప్పు, బియ్యం, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి ఈ నెల 11 నుంచి రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయించనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ బందరు రోడ్డులోని సివిల్ సప్లై కమిషనరు కార్యాలయంలో సోమవారం హోల్‌సేల్ వ్యాపారులు, మిల్లర్లు, సరఫరా దారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యావసర సరుకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడంతోపాటు వారికి ఉపశమనం కలిగించడం అవసరమన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.181 ఉండగా, రైతు బజార్లలో రూ.160లకు, బియ్యం మార్కెట్లో కిలో రూ.52.40 ఉండగా, కిలో రూ.48లకు, స్టీమ్డ్ బియ్యం మార్కెట్లో రూ.55.85 ఉండగా, తాము రూ.49 చొప్పున విక్రయించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయాలని జిల్లాల జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కమిషనరు సిద్ధార్థ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎమ్‌డి వీరపాండియన్ పాల్గొన్నారు.

కిండుగూడాలో పక్కా పాఠశాల భవనం

- సోషల్ మీడియా వార్తకు లోకేష్ స్పందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కిండుగూడాలో పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించాలని అధికారులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మన్యం ప్రాంతంలో ముంచింగిపుట్టు పరిధి కిండుగూడాలో గిరిజనులు శ్రమదానంతో పిల్లల పాఠశాల కోసం ఓ పాక నిర్మించారు. ఈ విషయాన్ని ఎక్స్ (ట్విట్టర్)లో పవన్ అనే జర్నలిస్టు పంచుకున్నారు. ఈ అంశం లోకేష్ దృష్టికి వచ్చిందని ఎక్స్‌లో పొందుపరిచారు. తమ పిల్లలకు విద్యను అందించే బడి కోసం గిరిజనులు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసిన పవన్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

పట్టిసీమతో సిరుల సీమగా కృష్ణా డెల్టా

- ఎత్తిపోతల పథకంతో లక్షల ఎకరాలకు సాగునీరు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో కృష్ణా డెల్టా సిరుల సీమగా మారుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద పట్టిసీమ ద్వారా వచ్చిన గోదావరి నీళ్ల కృష్ణమ్మలో కలుస్తున్న సందర్భంగా పూలు చల్లి, జల హారతి ఇచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, స్థానిక ప్రజాప్రతినిధులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... దేశ ప్రజలను కరవుకాటకాల నుంచి దుర్భిక్ష పరిస్థితుల నుంచి కాపాడే శక్తి ఒక్క నదుల అనుసంధానానికే ఉంటుందని మన తెలుగు బిడ్డ కెఎల్‌రావు ఎప్పుడో చెప్పారని.. దాన్ని నిజం చేస్తూ గోదావరిని కృష్ణమ్మతో చంద్రబాబు నాయుడు అనుసంధానించారని పేర్కొన్నారు. పోలవరం పూర్తయ్యేలోపు వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు అందించి.. తద్వారా డెల్టా ఆయకట్టు స్థిరీకరణకు సిఎం కృషి చేశారన్నారు. 24 పంపుల్లో ప్రస్తుతం 17 పంపుల ద్వారా 6,100 క్యూసెక్కుల నీరు డెల్టాకు విడుదలవుతోందని.. మిగిలిన పంపుల ద్వారా దాదాపు ఎనిమిది వేల క్యూసెక్కుల నీరు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఆలమట్టి, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్.. ఆపై కృష్ణా డెల్టాకు నీరు రావాలంటే ఆగస్టు వరకు ఆగాల్సి వస్తుందని.. ఈలోగా ప్రజలకు తాగునీరు, ఖరీఫ్ సాగుకు అవసరమైన సాగునీరు అందించేందుకు పట్టిసీమ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు, పక్కన దేవినేని,చిన్ని



వెంకటేష్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

‘అల్ట్రాటెక్’ ముట్టడి

(మొదటిపేజీ తరువాయి)

ఆస్పత్రుల్లోనూ చికిత్స పొందుతున్నారు.

చెక్కుల పంపిణీ

గ్రామస్తుల ఆందోళన నేపథ్యంలో ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి ప్రమాదంలో మృతి చెందిన ఆవాల వెంకటేష్ కుటుంబానికి రూ.50 లక్షలు, గాయపడిన వారికి రూ.25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ బాధిత కుటుంబ సభ్యులను ఫ్యాక్టరీలో పరామర్శించారు. వారికి కంపెనీ తరపున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఆ కుటుంబంలోని పిల్లలకు చదువు ఉచితంగా, గాయపడిన ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి ఉచితంగా చికిత్స కంపెనీ యాజమాన్యం అందిస్తుందని తెలిపారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

అల్ట్రాటెక్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. వెంకటేష్ మృతదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ఎంతమంది చనిపోయారనే దానిపై అనుమానాలు ఉన్నాయనీ, దానిపై యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఘటన దురదృష్టకరం : మంత్రి వాసంశెట్టి సుభాష్

అల్ట్రాటెక్ ప్రమాదంలో గాయపడి ఆంధ్ర, మణిపాల్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య, బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటన చాలా దురదష్టకరమన్నారు. కార్మికులకు ఇఎస్ఐ, బీమా వంటి పథకాలను సదరు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వర్తింపజేస్తున్నదీ లేనిదీ విచారించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులందరికీ ప్రభుత్వపరంగా నష్టపరిహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కమిషనర్ ఎం.శేషగిరిబాబు, విజయవాడ ఆర్‌డిఓ బిహెచ్.భవానీ శంకర్, డిఎంహెచ్ఓ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా వినాయక వేడుకలు

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. పర్యావరణ పరిరక్షకులు విజయ్ రామ్ ఆదివారం మంగళగిరిలోని పవన్‌కల్యాణ్ నివాసంలో కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు పవన్‌కు చేశారు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుందని పవన్‌కల్యాణ్ ఈ సందర్భంగా తెలిపారు. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చునని, ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన విగ్రహాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. బటర్ పేపర్‌కు బదులు తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే వ్యర్థాల నిర్వహణ కూడా సులభమవుతుందని పేర్కొన్నారు.



వైఎస్ఆర్ జయంతి సభలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ఆశయాలు కొనసాగించే వారే నిజమైన వారసులు

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాలని తాము కోరినప్పుడు వైఎస్ఆర్ సానుకూలంగానే స్పందించే వారన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్తు ఉద్యమ సమయంలో ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిన అనంతరం కాంగ్రెస్, కమ్యూనిస్టులు సమన్వయంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ గొప్ప రాజనీతిజ్ఞుడని, స్టేట్స్‌మెన్ అని ఆయన చెప్పారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ రాజకీయాల్లో విభేదాలున్నా, వ్యక్తిగతంగా ఒకరినొకరు గౌరవించుకోవాలని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిస్టులుగా తాము వెలుగొండకు పూల సుబ్బయ్య పేరు పెట్టాలని కోరిన వెంటనే ఆ పేరును ఆ ప్రాజెక్టుగా వైఎస్ఆర్ పెట్టారన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే ఆయనకు ఇచ్చే నివాళి అని చెప్పారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ హైదరాబాద్‌లో వైఎస్ఆర్ స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పార్టీ ఇన్‌చార్జీ దీపాదాస్‌మున్షీ, తెలంగాణ మ ంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపిలు కెవిపి రామచంద్రరావు, పళ్లంరాజు, ఉండవల్లి అరుణ్‌కుమార్, మాజీమంత్రులు రఘువీరారెడ్డి, తులసిరెడ్డి పాల్గొన్నారు. ఎపి పార్టీ ఇన్‌చార్జీ మాణిక్యం ఠాగూర్ సోనియా గాంధీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. రాహుల్ గాంధీ పంపిన వీడియో సందేశాన్ని సభలో ప్రదర్శించారు.

కడప ఆర్‌జెడి రాఘవరెడ్డిపై బదిలీ వేటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ కడప ప్రాంతీయ విద్యాధికారి వై రాఘవరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జిఓ 283ను సోమవారం విడుదల చేశారు. ఆయనపై క్రమశిక్షణ చర్యలు పెండింగ్‌లో ఉండటంతో బదిలీ వేటు వేసింది. కడప ఇన్‌ఛార్జి ఆర్‌జెడిగా కర్నూలు డిఇఓ కె శామ్యుయేలును నియమించారు. ప్రభుత్వానికి రాఘవరెడ్డి రిపోర్టు చేయాలని తెలిపారు.

టిటిడి మాజీ ఛైర్మన్, ఇఓలపై చర్యలు తీసుకోండి

- సిఎస్‌కు టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఇఓ ధర్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిడిపి డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డిని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ సచివాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. వైసిపికి లబ్ధి చేకూర్చేందుకు ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని, సంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకున్నారని విమర్శించారు. సిబిసిఐడి గానీ, విజిలెన్స్ శాఖతో గానీ విచారణ జరిపి అక్రమాలను వెలికి తీయాలని కోరారు. సంప్రదాయానికి విరుద్ధంగా ఐఎఎస్ అధికారిని కాకుండా ధర్మారెడ్డిని జెఇఓగా, తరువాత ఇఓగా వైసిపి ప్రభుత్వం నియమించిందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో ఉన్న పరిచయాలను దుర్వినియోగం చేస్తూ ఎన్నికల సమయంలో వైసిపికి విరాళాల సేకరణకు మార్గంగా ధర్మారెడ్డి వ్యవహరించారని ఆరోపించారు. తిరుమలలో గెస్ట్‌హౌస్‌లకు కేటాయించే భూముల్లోనూ సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను పాటించలేదని, ఫర్నీచర్ల మార్పు పేరుతో రూ.కోట్లు పక్కదారి పట్టంచారని వివరించారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా సివిల్ కాంట్రాక్టులకు టిటిడి నిధులను పక్కదారి పట్టించారని వివరించారు. శ్రీవాణి టికెట్లు పేరుతో వసూలు చేసిన డబ్బులను ఏ రకంగా ఖర్చు చేశారో చూపించలేదన్నారు.

ఇద్దరు సీఎంల భేటీపై రహస్యమెందుకు

- మాజీ మంత్రి అంబటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశమై ఏమి చర్చించుకున్నారో ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశంపై తెలంగాణా సిఎం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు చర్చించిన అంశాలను రహస్యంగా ఎందుకు వుంచారో చెప్పాలన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారో వివరణ ఇవ్వలేదన్నారు. నాగార్జునసాగర్ కుడికాలువకు నీళ్ల ఇవ్వాలంటే తెలంగాణ అనుమతి కావాలని, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల సమస్యలపై ఇద్దరు సిఎంలు ఎందుకు చర్చించలేదన్నారు. తెలంగాణా ప్రభుత్వం టిటిడి బోర్డు, సముద్రం తీరంలోని పోర్టుల్లో కూడా వాటా కోరుతోందని అన్నారు. రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అంటే అర్థమేంటో చెప్పాలని అన్నారు. పోలవరం అంశంలో కూడా తెలంగాణా ఒత్తిళ్లకు తలొగ్గారని విమర్శించారు. చంద్రబాబు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రానికి చెందిన ఐదు గ్రామాలను తెలంగాణలో కలిపేస్తారా అని ప్రశ్నించారు.

కిడ్నీ తీసుకుని మోసం

- రూ.30 లక్షలు ఇస్తామని రూ.1.10 లక్షలు ఇచ్చారు
- గుంటూరు ఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కిడ్నీ ఇస్తే రూ.30 లక్షలు ఇస్తామని మోసం చేశారని ఒక వ్యక్తి సోమవారం జిల్లా ఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేశారు. గుంటూరుకు చెందిన మధుబాబు అనే వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన బాషా అనే వ్యక్తి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో కిడ్ని తీసుకున్నారని, ఒప్పందం ప్రకారం రూ.30 లక్షలు చెల్లిస్తానన్నాడు. తాను ఆర్థిక బాధల్లో ఉండి కిడ్నీ విక్రయానికి ఒప్పుకున్నానని తెలిపారు. ఎడమ వైపు కిడ్నీ తీసుకుంటామని కుడివైపు తీసుకున్నారని, అడిగితే ఏదైనా ఒకటే కదా అని వైద్యులు బుకాయించారని చెప్పారు. కిడ్నీ తీసిన విధానంపై ప్రశ్నించగా తనకు అక్రమంగా మత్తు మందు ఇచ్చి రోజుల తరబడి ఇబ్బంది పెట్టారన్నారు. భాషా అనే వ్యక్తి రూ.30 లక్షలకు గాను కేవలం రూ.లక్షా 10 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. మిగిలిన డబ్బు గురించి అడిగితే బెదిరింపులకు దిగారని గుంటూరులోని ఎస్‌పి కార్యాలయంలో బాధితుడు మధుబాబు ఫిర్యాదు చేశాడు. ఆస్పత్రి వైద్యులపైనా, బాషాతో పాటు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి డోలా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకూ సత్వరమే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సచివాలయంలో మంత్రి సోమవారం వినతులు స్వీకరించారు. వినికిడి ప్లాస్టిక్ యంత్రాలను గత ప్రభుత్వం నిలిపివేసిందని వికలాంగ అసోసియేషన్ ప్రతినిధులు.. మంత్రి దృష్టికి తీసుకురాగా, అర్హులైన వారికి యంత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రూరల్ ఏరియా గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లపై పనిభారం పెరిగిపోతుందని గ్రామ, వార్డు సచివాలయ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నూతన విధి విధానాలు రూపొందిస్తామని మంత్రి చెప్పారు.

సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న మంత్రి లోకేష్

ఏడాదికి 5 లక్షల ఉద్యోగాలు

- కెజి నుంచి పిజి వరకు సంస్కరణలు
- విద్యార్థుల అభినందన సభలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏడాదికి 5 లక్షల ఉద్యోగాలు కల్పించడం, తద్వారా పేదరికం లేని రాష్ట్రమే తమ లక్ష్యమని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా పనిచేస్తానని పేర్కొన్నారు. పెట్టుబడులు తెచ్చి ఉద్యోగాలిస్తామన్నారు. సింపుల్ గవర్నమెంట్-ఎఫెక్టివ్ గవర్నెన్స్ తమ విధానమని జిఓ 225 విడుదల కారణంగా ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన 25 మంది వికలాంగ విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. కెజి నుంచి పిజి వరకు విద్యలో సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ధ్యేయమని లోకేష్ ఈ సందర్భంగా అన్నారు. బటన్ నొక్కితే వికలాంగుల సర్టిఫికెట్లు నేరుగా వచ్చేలా ఆరు నెలల్లో ప్రక్షాళన చేస్తామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా సమయానికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాలని, గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల మంది విద్యార్థులు తగ్గిపోయారని తెలిపారు. ఐదేళ్లలో పాఠశాలల్లోని సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. యువత సమస్యలను పాదయాత్రలో తెలుసుకున్నానని, వారికి అండగా నిలిచేందుకు విద్యాశాఖను తీసుకున్నానని వివరించారు. ఏ సహాయం కావాలన్నా, గైడెన్స్ కావాలన్నా అన్నగా సహాయం చేస్తానని తెలిపారు. ఏ ఇబ్బంది వచ్చినా వాట్సాప్ మేసేజ్ పంపితే వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. చదువు పూర్తయ్యాక అమరావతి వచ్చి సేవలందించాలని, ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనని చెప్పారు. సీట్లు సాధించిన విద్యార్థులకు లోకేష్ తన సొంత ఖర్చులతో ల్యాప్‌టాప్‌లను బహుకరించారు. తమకు సీట్లు వచ్చేలా మంత్రి కృషి చేశారని మంత్రికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి నిధి మీనా పాల్గొన్నారు.

అగ్నిమాపకశాఖ కార్యాలయాల్లో ఆధునిక వసతులు సమకూర్చుకోండి

- హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని అగ్నిమాపకశాఖ కార్యాలయాల్లో, వాహనాల్లో ఆధునిక వసతులను సమకూర్చుకోవాలని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, అగ్నిమాపకశాఖపై మంత్రి అనిత తన ఛాంబర్‌లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగ్నిమాపక సేవల ఆధునికీకరణ కోసం పక్కాగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అగ్నిమాపకశాఖ తక్షణ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తులు, అగ్నిప్రమాదాలు, తుపానులు, వరదలు, రోడ్డు, రైలు ప్రమాదాలు సంభవించినపుడు తక్షణం స్పందించేలా అన్ని వసతులనూ సమకూర్చుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలానికి ఒక దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్లాలని ఆదేశించారు. సమావేశంలో హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, అగ్నిమాపకశాఖ డిజి శంకబ్రత బాగ్చీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

- 35మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగియడంతో పరిపాలనపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. పార్టీ కోసం చిత్తశుద్ధిగా పనిచేయడమే గీటురాయిగా 35 మందిని కార్పొరేషన్ల ఛైర్మన్లుగా నియమించారు. పార్టీ టికెట్ ఆశించి భంగపడినవారికి, ఎన్నికల్లో ఓడిపోయిన సీనియర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యతనిచ్చారు. మార్చి 15 నాడే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేసినా ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆ జిఓలను అంతర్గతంగానే ఉంచారు. సోమవారం సిఎంఓ అధికారులు ఆ ఉత్తర్వులను మీడియాకు విడుదల చేశారు. సాధ్యమైనంత త్వరగా బాధ్యతలు స్వీకరించాలని ఛైర్మన్లకు సిఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిసింది.సీనియర్ లీడర్లు జంగా రాఘవరెడ్డికి ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ, మెట్టు సాయికుమార్‌కు మత్స్య సహకార సమాఖ్య, పొడెం వీరయ్యకు అటవీ అభివృద్ధి కార్పొరేషన్, జనక్ ప్రసాద్‌కు కనీస వేతనాల సలహా బోర్డు, ఎం విజయబాబుకు ఐడిసి, ఇ అనిల్‌కు ఖనిజాభివృద్ధి సంస్థ, నిర్మలా జగ్గారెడ్డికి టిఎస్ఐఐసి, పటేల్ రమేష్ రెడ్డికి పర్యాటక అభివృద్ధి సంస్థ, శివసేనా రెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ, ఎన్ ప్రీతమ్‌కు ఎస్సి కార్పొరేషన్, బెల్లయ్య నాయక్‌కు ఎస్‌టి కార్పొరేషన్ ఛైర్మన్లుగా నియమితులయ్యారు.



తుంగభద్రకు 37వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ప్రజాశక్తి -హోళగుంద

కర్ణాటక రాష్ట్ర శివమొగ్గ, దవనగిరి, రాణి బెన్నూర్, తదితర ప్రాంతాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు రోజుకు 37,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు బోర్డ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్‌లో 22 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. రుతుపవనాల కారణంగా రెండు మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత ఏడాది వర్షాలు లేక బెంగళూరు, ముంబయి తదితర ప్రాంతాలకు రైతులు వలస వెళ్లారు. అక్కడ పనులు దొరకకపోవడంతో తిరిగి సొంత గ్రామాలకు వచ్చి తమ పొలాల్లో పనులు చేసుకుంటున్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రి వ్యాఖ్యలు హేయం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నష్టాల్లో కూరుకుపోవడం వల్లే కేంద్రం ప్రయివేటుపరం చేయాలని భావించిందని కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ అనడం సత్యదూరమని, ఆయన వ్యాఖ్యలు అత్యంత హేయమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పేర్కొంది. స్టీల్‌ప్లాంట్ నష్టాలు పూడ్చడం ఏ ప్రభుత్వానికైనా కష్టమని అనడాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ విధానం ప్రయివేటు వారికి కొమ్ము కాయడమేనని తేటతెల్లమైందని విమర్శించింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1343వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ సిఐ అండ్ సిసిపి, కోకో ఒవెన్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు ఎన్ రామారావు, డి ఆదినారాయణ మాట్లాడారు. ఈ ఏడాది కూడా విశాఖ స్టీల్ నష్టాల్లో ఉందని కేంద్ర సహాయ మంత్రి పేర్కొనడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని అన్నారు. నష్టాలకు కేంద్ర బిజెపి ప్రభుత్వ ఆంక్షలే కారణమని తెలిపారు. 2021లో నికర లాభాల్లో ఉండి 28 వేల కోట్లు టర్నోవర్ చేసిన విశాఖ ఉక్కును అదానీకి, అంబానీకి అమ్మేందుకు చేస్తున్న కుట్రలను వివరించారు. ఉత్పత్తికి కావలసిన రా మెటీరియల్ కొనుగోలు చేయకుండా, అనేక విభాగాలను ఆపేసి, వైజాగ్ స్టీల్ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసింది ఎవరని ప్రశ్నించారు. దీక్షల్లో దాసరి శ్రీనివాస్, గోపాల్ రాజు, కామేశ్వరరావు, నూకరాజు కూర్చున్నారు.

నెలవారీ వివరాలేవీ?

- త్రైమాసిక సమాచారంలోనూ జాప్యం
- కాసుల వర్షం కురిపిస్తున్న జిఎస్‌టి
- సంపన్నులకే పన్ను మినహాయింపులు
- సామాన్యుల జేబులకు చిల్లులే

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) కింద నెలవారీ ఆదాయం రికార్డు స్థాయిని చేరుతోంది. అయితే అధికారులు మాత్రం రాష్ట్రాలకు నెలవారీగా పంపకాలు జరపడం లేదు. సాధారణంగా అధికారులు పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి నెలవారీ రాబడుల సమాచారాన్ని అందిస్తారు. అయితే ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి అలాంటి సమావేశాన్ని నిర్వహించలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తరచుగా సమాచారంలో పారదర్శకత, జవాబుదారీతనం గురించి మాట్లాడుతుంటారు. ఆచరణలో మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

జాప్యంపై అనుమానాలు

ఆర్థిక సమాచారాన్ని విడుదల చేయకుండా ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. సంపన్న దేశాలు నెలవారీగా జీఎస్టీ సమాచారాన్ని విడుదల చేస్తున్నాయి. కానీ మన దేశంలో త్రైమాసిక సమాచారం రెండు నెలల ఆలస్యంగా బయటికి వస్తోంది. ప్రభుత్వం నెలవారీ జీఎస్టీ సమాచారాన్ని ప్రతి నెలా మొదటి తేదీన విడుదల చేస్తే ప్రభుత్వానికి సంబంధించిన ఆర్థిక వివరాలు అందరికీ తెలుస్తాయి.

సామాన్యుల జేబులు కొల్లగొడుతోంది

జిఎస్‌టి విధించడానికి ముందు కంటే దానిని అమలు చేసిన తర్వాత పన్ను రేటు తగ్గిందని ఆర్థికవేత్తలు తెలిపారు. అధిక రాబడులు ఎప్పుడూ ఆనందదాయకమే. అయితే అధిక ధరలు, తక్కువ ఆదాయాలతో జీవితాలు నెట్టుకొచ్చే కుటుంబాల జేబులను ప్రభుత్వం కొల్లగొడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. 2017లో ప్రభుత్వ సగటు నెలవారీ ఆదాయం రూ.85,000 కోట్లు ఉండగా ఇప్పుడది రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. అంటే పరోక్ష పన్ను రాబడులు గణనీయంగా పెరిగాయన్న మాట. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నెలవారీ జిఎస్‌టి వసూళ్లు సగటున రూ.1.51 లక్షలు ఉండగా అది 2023-24లో రూ.1.68 లక్షల కోట్లకు పెరిగింది.

పెరిగిన వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు మోత మోగాయి. ఏప్రిల్ నెలలో వసూళ్లు రికార్డు స్థాయికి చేరాయి. ఆ నెలలో రూ.2.10 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. మే, జూన్ నెలల్లో రూ.1.73 లక్షల కోట్ల చొప్పున ఆదాయం వచ్చింది. మరో మాటలో చెప్పాలంటే ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో అంటే తొలి త్రైమాసిక కాలంలో రూ.5.57 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది.

మినహాయింపులతో ఎవరికి లాభం ?

జిఎస్‌టి రేట్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పన్ను మినహాయింపులను రద్దు చేస్తే పన్ను చెల్లింపుదారులపై భారం పడదని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్‌ఐపిఎఫ్‌పి) విడుదల చేసిన వర్కింగ్ పేపర్ తెలిపింది. ఇది స్వతంత్ర ప్రతిపత్తి కలిగి, ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న పరిశోధనా సంస్థ. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ ఖర్చు చేస్తున్న వినియోగదారులు జిఎస్‌టి మినహాయింపుల నుండి ప్రయోజనాలు పొందుతున్నారని ఈ సంస్థ చెబుతోంది. తక్కువ ఖర్చు చేస్తున్న వినియోగదారులే అధిక ప్రయోజనం పొందుతున్నారన్న వాదనను ఈ పత్రం పటాపంచలు చేసింది. మినహాయించిన వస్తువులు, సేవలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం ద్వారా పన్ను వ్యవస్థను విస్తృతం చేయవచ్చునని, ఇది తిరోగమన చర్య కాబోదని ఆ పత్రం తెలిపింది.

పన్ను రేటు పెంచితే మరింత భారమే

ఎక్కువ ఖర్చు చేసే వారికి మినహాయింపులు ప్రయోజనం చేకూరిస్తే తక్కువ ఖర్చు చేసే వారికి తక్కువ పన్ను రేట్లు ప్రయోజనం కలిగిస్తాయని, కాబట్టి యథాతథ స్థితిని పాటించాలని పత్రం సిఫార్సు చేసింది. ఉదాహరణకు తక్కువ పన్ను పరిధిలో 5% మినహాయింపులు ఉన్న వస్తువుల వినియోగం నెలవారీ సగటు వ్యయంలో కేవలం 4.8% మాత్రమే. అయినా 5% తక్కువ పన్ను రేటు పరిధిలో ఉన్న వారికి సగటు నెలవారీ వ్యయంలో 18.5%-36.5% వాటా ఉంది. కాబట్టి పన్ను రేటును పెంచే ప్రయత్నం చేస్తే పన్ను భారాన్ని పెంచినట్లే అవుతుంది.

తప్పుకోండి..?

- రేషన్ దుకాణదారులపై టిడిపి నేతల హుకుం!
- ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపునకు ఒత్తిళ్లు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వేధింపులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి కడప జిల్లాలో అధికార మార్క్ పాలన సాగుతోంది. జిల్లాలో 70 నుంచి 101 ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. గ్రామీణప్రాంతాలను ప్రభావితం చేసే శాఖలపై టిడిపి దృష్టి సారించింది. రేషన్ దుకాణాలు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిసెంట్లు, మార్కెట్‌యార్డు వంటి విభాగాల్లో అవుట్ సోర్సింగ్ కింద పలువురు ఉద్యోగాలు చేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో పౌరసరఫరాల విభాగం పరిధిలో సుమారు 1,750 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీరిలో పలువురు వైసిపి మద్దతు కలిగిన రేషన్ దుకాణదారులు ఉన్నారు. ఇటీవల కడప నగరంలో పలువురు బియ్యం వ్యాపారులను మొదలుకుని బియ్యం కాంట్రాక్టు ఏజెన్సీల నుంచి మిల్లర్ల వరకు ఎవరినీ వదలకుండా కాంట్రాక్టులను, వ్యాపారాలను వదిలి వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఓ పోలీస్ కాంప్లెక్స్ లీజులను పంచుకునే ప్రయత్నం చేయడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. ఇంతటితో ఆగకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని ఫీల్డ్ అసిస్టెంట్లపై కన్నేసింది. వైసిపి హయాంలో పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు పెద్దఎత్తున ఉన్నాయి. ఇటువంటి వారి స్థానాల్లో ఆసక్తి కలిగిన టిడిపి మద్దతు దారులను నియమించేందుకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల వారీగా లెక్కలు సేకరించే ప్రయత్నం జోరుగా సాగుతోంది. వీటితోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైసిపి హయాంలో వైసిపి నాయకులు నిల్వ చేసుకున్న ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని టిప్పర్ రూ.15 వేల చొప్పున అమ్ముకున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 36 మార్కెట్ యార్డులు ఉన్నాయి. వైసిపికి చెందిన చైర్మన్లు మొదలుకుని డైరెక్టర్ల వరకు రాజీనామా చేశారు. వీరి స్థానాల్లో టిడిపి మద్దతుదారులను నియ మించుకునే ప్రయత్నం సాగుతోంది.

రాష్ట్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ హరి ప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని శాసనమండలి సభ్యులు పి హరిప్రసాద్ అన్నారు. శాసనమండలి సభ్యునిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి సోమవారం ఆయన ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాసనమండలి సభ్యత్వాన్ని బాధ్యతాయుతమైన పదవిగా భావిస్తున్నట్లు తెలిపారు. తన మీద నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నేతలు పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world

[illegible]

క్ర. సం.	లోన్ ఖాతా సంఖ్య	రుణగ్రహీత పేరు	బకాయి మొత్తం	[illegible]
1	XXXX2056	[illegible]	3,26,352.24	19-06-2024
2	XXXX4201	[illegible]	20,06,137.52	09-07-2024
3	XXXX0839	[illegible]	5,20,971.67	02-07-2024

తేది : 03.07.2024
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ICICI Bank

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది/ బకాయి మొత్తం	శాఖ పేరు
1.	[illegible] / LBVJW00005769046/ LBVJW00005775770	[illegible] స్వాధీనం తేది 04-07-2024	31/01/2024 Rs. 30,79,987.00/-	[illegible]
2.	[illegible] / LBVJW00001752551	[illegible] 04-07-2024	17/02/2024 Rs. 16,38,253.00/-	[illegible]

తేది : 09, జులై, 2024
ప్రదేశం : [illegible]
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

బహిరంగ ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, [illegible] బెంగళూరు 560068.

[illegible] 2002 [illegible] 13(2) [illegible]

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ రుణ ఖాతా నెంబరు & చిరునామా	సెక్యూర్డ్ ఆస్తి/ స్వాధీనం చేసుకోవాల్సిన ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	[illegible] గుంటూరు-522001/ LBGTR00005052629	[illegible]	18/05/2024 Rs. 17,57,844.00/-	12/02/2024
2.	[illegible] మంగళగిరి-522503/ LBVJW00004552317	[illegible]	14/05/2024 Rs. 30,98,789.00/-	04/03/2024
3.	[illegible] నరసరావుపేట, గుంటూరు-522601/ LBNAR00005910136	[illegible]	16/05/2024 Rs. 33,73,442.00/-	07/03/2024
4.	[illegible] LBNAR00000040646	[illegible]	17/05/2024 Rs. 25,10,291.00/-	04/03/2024
5.	[illegible] విజయవాడ-520010/ LBVJW00005545690	[illegible]	30.04.2024 Rs. 25,58,160.00/-	01/02/2024
6.	[illegible] LBVJW00006853030/ LBGTR00006002419	[illegible]	30/05/2024 Rs. 37,81,588.00/-	11/03/2024

[illegible] 2002 [illegible] 60 [illegible]

తేది: జులై 09, 2024, ప్రదేశం: [illegible]
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, [illegible] విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (30 రోజుల ప్రకటన)
[illegible] 2002 [illegible]

[illegible]

తేది : 03.07.2024
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ముందడుగు

రాష్ట్ర విభజన జరిగాక పదేళ్లయినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య పెండింగ్ పడ్డ సమస్యల పరిష్కారానికి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ భేటీ కావడం స్వాగతించదగిన పరిణామం. సమావేశానికి చంద్రబాబు చొరవ చూపి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాయడం, వెంటనే రేవంత్‌రెడ్డి స్పందించడం అభినందనీయం. శనివారం హైదరాబాద్‌లో ఇద్దరు సి.ఎం.లు, ఇరు రాష్ట్రాల మంత్రులు, అధికారుల భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది. ఇరు రాష్ట్రాల మధ్య పేరుకుపోయిన విభజన సమస్యల పరిష్కారానికి తొలి సమావేశంలోనే ప్రాథమిక రోడ్ మ్యాప్ ఖరారైంది. మూడంచెల వ్యవస్థ ఏర్పాటుకు ఉభయులూ ముందుకొచ్చారు. తొలి దశలో అధికారుల కమిటీ చర్చించి సమస్యలకు పరిష్కారం చూపుతుంది. అక్కడ తేలని అంశాలు మంత్రుల కమిటీ ముందుకు వెళతాయి. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే చివరిగా ముఖ్యమంత్రులు పరిష్కరిస్తారు. చర్చలు, పరిష్కారాలను సాగదీయకుండా నిర్ణీత కాల వ్యవధి నిర్ణయించుకొని పూర్తి చేయడానికి ఇరు పక్షాలూ పరస్పర అంగీకారానికి రావడం హర్షణీయం. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపిణీ, చట్టంలో పేర్కొనని ఆస్తుల పంపిణీ, విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల విభజన, రాష్ట్ర ఆర్థిక సంస్థ వంటి ప్రధాన అంశాలపై చర్చకు మొదటి సమావేశంలో ప్రాధాన్యమిచ్చారు. మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడిగా పని చేయాలని నిర్ణయించారు. ఇద్దరు సి.ఎం.ల మధ్య మరోసారి భేటీ ఉంటుందని సంకేతాలిచ్చారు.

రాష్ట్ర విభజనకు ముందు రెండు ప్రాంతాల మధ్య తలెత్తిన ఆవేశకావేశాలను విభజన అనంతరం కూడా కొందరు పనిగట్టుకొని కొనసాగించారు. ఓటుకు నోటు, ఫోన్ ట్యాపింగ్, నదీ జలాలు, కరెంట్, విలీన మండలాలు...ఇలా తడవకో అంశాన్ని ముందుకు తెచ్చి రెండు వైపులా సెంటిమెంట్‌ను సజీవంగా ఉంచడానికి పడరాని పాట్లూ పడ్డారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ నాడే వెంటనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తతలు, రెండు రాష్ట్రాల పోలీసుల మోహరింపు పరాకాష్ట. కరోనా సమయంలో ఆంధ్రా నుంచి తెలంగాణలోకి అంబులెన్స్‌లను అడ్డుకోవడం మరో దురాగతం. సెంటిమెంట్‌ను రేగ్గొట్టడంలో బిజెపి అన్ని విధాలుగా ముందుంది. రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాల సమస్యను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం తనే తరచు వివాదాలకు కారణమైంది. విభజన సమస్యల పరిష్కారానికి ఇద్దరు సి.ఎం.ల మధ్య గడచిన పదేళ్లల్లో ప్రత్యేకంగా సమావేశమైంది లేదు. కేవలం మర్యాదపూర్వక కలయికలు, లేదంటే ప్రారంభోత్సవాలకే! గతానికి భిన్నంగా ఇప్పుడు విభజన సమస్యల పరిష్కారానికి ఇరు వైపులా చొరవ చూపడం, ఆచరణాత్మకంగా అడుగు ముందుకేయడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంతోషం కలిగిస్తుంది.

ఎంతటి జటిల సమస్య పరిష్కారానికైనా చర్చలే ఏకైక మార్గం. రెండు తెలుగు రాష్ట్రాలూ కూర్చొని పరస్పరం సామరస్యపూర్వకంగా చర్చించుకుంటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. కేంద్రంలో బిజెపి అధికారంలోకొచ్చాక సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించింది. రాష్ట్రాల హక్కులను కాలరాయడంతోపాటు అధికారాలను కేంద్రీకృతం కావించి పెత్తనం చెలాయించి రాజకీయంగా పబ్బం గడుపుకుంటోంది. ఈ తరుణంలో కేంద్రానికి అవకాశం ఇవ్వకుండా రెండు తెలుగు రాష్ట్రాలూ తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలి. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలాలపై అధికారాలు కేంద్రం చేతికి చేరిన విపత్కర విషయాన్ని గమనంలో పెట్టుకోవాలి. విభజన హామీలు, హోదాపై కేంద్రం మాట తప్పింది. విభజన హామీలు, ఆర్థిక మద్దతు, బకాయిల చెల్లింపులు, హోదా కోసం రెండు రాష్ట్రాలూ కేంద్రంపై పోరాడాలి. ప్రత్యేక హోదా అంశానికి ప్రాధాన్యత లేదని ఢిల్లీ పర్యటన అనంతరం ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొనడం తగదు. రాష్ట్ర ఖజానాకు ఇవ్వాల్సిన నిధులను, ఆర్థిక తోడ్పాటును కేంద్రం హోదాతో ముడిపెట్టడం అభ్యంతరకరం. విభజన హామీలు, ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. కేంద్రం నుంచి వాటిని సాధించేందుకు తగిన కృషి చేయాలి.

మహనీయుల మాట



ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో,
ఎక్కడ మనిషి సగర్వంగా తలెత్తుకు
తిరగగలడో, ఎక్కడ మన చదువూ విజ్ఞానం
మూఢనమ్మకాల్లో ఇంకిపోదో, ఎక్కడ
ఒక మనిషి తోటిమనిషిని దోచుకోడో,
అక్కడ, ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి
నా ఈ దేశాన్ని మేలుకొలుపు.

- రవీంద్రనాథ్ టాగూర్,
విశ్వకవి.

Rabindranath Tagore

ఫ్రెంచి వామపక్ష కూటమి-ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యక్రమం


ప్రభాత్ పట్నాయక్

ఈ మధ్య యూరోపియన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో పచ్చి మితవాద శక్తులు చెప్పుకోదగ్గ రీతిలో విజయాలు సాధించాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ఫ్రెంచి పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించడానికి నిర్ణయించాడు. ఈ ఎన్నికల్లో మితవాద శక్తిగా ఉన్న లీపెన్‌ను ఢీ కొనడానికి వామపక్ష పార్టీలలో నాలుగు న్యూ పాపులర్ ఫ్రంట్ పేరుతో ఒక కూటమిగా ఏర్పడ్డాయి. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, గ్రీన్ పార్టీ లతోబాటు ఫ్రాన్స్ అన్‌బౌడ్ (ఇది జీన్ లూక్ మెలెంకన్ నాయకత్వంలో ఉంది) ఈ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ కూటమి ఏర్పాటు ఒక చారిత్రిక ప్రాధాన్యత కలిగినట్టిది. 1930 దశకంలో ఫ్రాన్స్‌లో పాపులర్ ఫ్రంట్ అనే కూటమి ఏర్పడింది. అప్పటికి యూరప్‌లో పెను ప్రమాదంగా ముందుకొచ్చిన ఫాసిజాన్ని, ముఖ్యంగా జర్మనీలో అధికారాన్ని చేజిక్కించుకున్న నాజీ హిట్లర్ ఫాసిజాన్ని ఎదిరించడానికి ఈ ఫ్రంట్ అప్పట్లో ఏర్పడింది. మళ్ళీ ఇప్పుడు నయా ఫాసిజం యూరప్‌లో పెద్ద ప్రమాదంగా ముందుకొస్తున్న సందర్భంలో ఈ న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) ఏర్పడింది.

ఇప్పుడు ఎన్నికలలో ప్రధానంగా బరిలో ఉన్నవారిలో మాక్రాన్ సూటిగానే నయా ఉదారవాద విధానాలను బలపరుస్తున్నాడు. అతడి పార్టీకి విజయావకాశాలు బాగా తగ్గిపోయాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక తీవ్ర మితవాద శక్తిగా ఉన్న లీ పెన్ పార్టీ ఆర్థిక విధానాలమీద ఎటువంటి స్పష్టతా ఇవ్వకుండా దాటవేస్తోంది. ఇప్పటికి ఆ పార్టీ గుత్త పెట్టుబడిదారీ వర్గానికి కొంత అనుకూలంగా ఉంది. "సరైన తరుణంలో" అది బహిరంగంగానే గుత్త పెట్టుబడితో జట్టు కడుతుంది. మూడవ శక్తిగా ఉన్న ఎన్‌పిఎఫ్ తన ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యక్రమాన్ని స్పష్టంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అమెరికాకు అనుకూల వైఖరిని తీసుకుంది. కూటమి భాగస్వాములైన సోషలిస్టులను కలుపుకుపోవలసి వున్నందున ఈ రాజీ అవసరం అయింది. అదే విధంగా గాజా లో జరుగుతున్న ఊచకోత విషయంలో కూడా మరో భాగస్వామి అయిన మెలెంకన్ భావాలకు అనుగుణంగా వ్యవహరించింది. ఇలా కొన్ని అంశాలలో రాజీ పడినప్పటికీ, నయా ఉదారవాదం విషయంలో మాత్రం స్పష్టంగా పూర్తి వ్యతిరేక వైఖరిని తీసుకుంది.

నెలవారీ కనీస వేతనాన్ని పెంచడం, ఆహార దినుసులు, పెట్రోలు, గ్యాస్, విద్యుత్తు వంటి నిత్యావసరాల ధరలపై సీలింగ్ విధించడం, ఈ మధ్య మాక్రాన్ పెంచిన రిటైర్మెంట్ వయో పరిమితిని 64 నుండి తగ్గించడం (దీని వలన ప్రభుత్వం చెల్లించవలసిన పెన్షన్ల బడ్జెట్ పెంచాలి), పర్యావరణ రక్షణకు, పౌర సేవలకు కేటాయింపులు భారీగా పెంచడం వంటి ప్రతిపాదనలు ఎన్‌పిఎఫ్ కార్యక్రమంలో ఉన్నాయి. వీటన్నింటికీ అయ్యే అదనపు ఖర్చును ఎన్‌పిఎఫ్ జాగ్రత్తగా అంచనా వేసి లెక్కలు కట్టింది. ఆ అదనపు ఖర్చు కోసం ద్రవ్యలోటును పెంచకుండా అదనపు వనరుల సమీకరణకు ప్రతిపాదనలు చేసింది. తద్వారా యూరోపియన్ యూనియన్ ద్రవ్యలోటుపై విధించిన నియంత్రణకు లోబడి నడుచుకోవచ్చు. అదనపు వనరులకోసం సంపద పన్ను ను మళ్ళీ ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించింది (దీనిని మాక్రాన్ గతంలో రద్దు చేశాడు.). వివిధ రకాల పన్నుల వసూళ్ళలో ఉన్న లోపాలను సరిచేయాలని ప్రతిపాదించింది. వారసత్వంగా సంపదను పొందేవారు ఒక పరిమితికి మించి ఆ సంపదను పొందకుండా ఉండేలా సీలింగు విధించాలని, ఆ సీలింగుకు మించి ఉన్న సంపదను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రతిపాదించింది.

ఇదంతా నయా ఉదారవాదానికి పూర్తి వ్యతిరేక దిశలో ఉంది. ఇన్నేళ్ళుగా నయా ఉదారవాదం ప్రబోధిస్తున్న విషయాన్ని పరమ సత్యంగా ప్రధాన స్రవంతి మీడియా ప్రచారం చేస్తూ వస్తోంది. ఈ ప్రచారం ఒక్క ఫ్రాన్స్‌కే పరిమితం కాలేదు. భారతదేశంతో సహా యావత్ ప్రపంచమంతటికీ ఈ ప్రచారం సాగింది. ఒక సందర్భంలో (కరోనా అనంతర కాలంలో) అన్ని దేశాలూ కార్పొరేట్ పన్ను కనీసం 25 శాతం విధించాలన్న ప్రతిపాదన చర్చకు వచ్చింది. దీనికి కారణం ఉంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం దేశాలు పోటీ పడి కార్పొరేట్ పన్నును తగ్గిస్తూ వచ్చాయి. పన్ను ఎక్కువగా ఉంటే పెట్టుబడులు తమ దేశానికి రావన్న ఆందోళన దీనికి కారణం. కాని దాని ఫలితంగా కార్పొరేట్ పన్ను రేటు మొత్తంగానే తగ్గిపోయింది. ప్రభుత్వాలకు రాబడి తగ్గిపోయింది. ఈ పరిస్థితి నుండి బైట పడడానికి అన్ని దేశాలూ కూడబలుక్కుని కార్పొరేట్ పన్ను కనీసం 25 శాతం ఉండేలా నిర్ణయించాలని ప్రతిపాదన వచ్చింది. కాని ఈ ప్రతిపాదన మీద చాలా దేశాలు రకరకాలుగా అడ్డుపుల్లలు వేశాయి. చివరకి కనీస కార్పొరేట్ పన్ను 15 శాతం ఉండేందుకు అంగీకారం కుదిరింది. ఐతే చాలా దేశాల్లో అప్పటికే అంతకన్నా ఎక్కువ పన్ను ఉంది. బడా కార్పొరేట్లమీద అదనపు పన్నులు విధించడానికి ప్రభుత్వాలు ఎంత వెనకాడుతున్నాయో ఈ ఉదంతం తెలియజేస్తోంది. ఇది నయా ఉదారవాదం పర్యవసానం. ఇటువంటి పరిస్థితిలో ఎన్‌పిఎఫ్ బడా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించాలని ప్రతిపాదించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇక సంపద పన్ను విధించే విషయంలో ఎక్కువగా చేస్తున్న వాదన ఒకటుంది. ఈ సంపద పన్నును అమలు చేయడం చాలా కష్టం అని, దాని ద్వారా వచ్చే ఆదాయం కన్నా ఆ పన్ను వసూలు కోసం ఏర్పాటు చేసే యంత్రాంగానికి అయ్యే ఖర్చు ఎక్కువ అని ఆ వాదన అంటుంది. భారతదేశంలో గతంలో ఉన్న సంపదపన్ను విధానాన్ని మార్చివేయడాన్ని సమర్ధించుకోడానికి ఈ వాదననే ముందుకు తెచ్చారు. సంపద పన్నును అరకొరగా వసూలు చేయడం, దాని ఫలితంగా వచ్చే కొద్దిపాటి ఆదాయాన్ని చూపించి అసలు సంపదపన్ను వసూలు చేయడమే దండగ అని చెప్పి ఏకంగా సంపద పన్నునే రద్దు చేయడం వాళ్ళ వ్యూహం.

ఎన్‌పిఎఫ్ ఇప్పుడు ప్రతిపాదించినట్టే గతంలోనూ వేరు వేరు రాజకీయ కూటములు సంపద పన్ను విధించాలన్న ప్రతిపాదనలు ముందుకు తెచ్చాయి. అమెరికాలో గత అధ్యక్ష ఎన్నికల సందర్భంగా బెర్నీ శాండర్స్, ఎలిజబెత్ వారెన్ సంపద పెరిగే కొద్దీ దాని మీద విధించే పన్ను రేటును పెంచాలన్న ప్రతిపాదనలు చేశారు. అమెరికన్ పాలకవర్గం వారిద్దరూ డెమాక్రటిక్ పార్టీ తరఫున అభ్యర్థులుగా నామినేట్ కాకుండా చూసుకుంది. ఆ కారణంగా వారి ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఈ మధ్య ఫ్రెంచి ఆర్థికవేత్త థామస్ పికెటీ, అతడి బృందం భారతదేశంలో సంపద పన్నును తిరిగి ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ బృందం ప్రపంచ అసమానతల గణాంకాలను నిత్యం పర్యవేక్షిస్తూ వాటిని తగ్గించడానికి సూచనలు చేసే సంస్థను నడుపుతోంది (వరల్డ్ ఇనీక్వాలిటీ డేటాబేస్). ఇటువంటి ప్రతిపాదనను ఇక్కడి వామపక్షాలు ఎప్పటి నుంచో చేస్తూనే వున్నాయి.

ఎన్‌పిఎఫ్ ప్రతిపాదించిన విధంగా వారసత్వ పన్ను వ్యవస్థను సమూలంగా మార్చడం ఏ ప్రజాస్వామ్య దేశానికైనా చాలా అవసరం. నిజానికి ఈ మార్పు పెట్టుబడిదారీ సిద్ధాంతాన్ని బలపరుస్తుంది. కొన్ని ప్రత్యేక లక్షణాలు, నైపుణ్యాలు కలిగివున్న వాళ్ళకి అందుకు ప్రతిఫలంగా సంపదను సమకూర్చుకునే హక్కు ఉండాలే తప్ప ఆ ప్రత్యేకతలతో, నైపుణ్యాలతో నిమిత్తం లేకుండా కేవలం సంపన్నులకు సంతానంగా జన్మించినందు వల్ల ఆ తల్లిదండ్రుల సంపదపై హక్కు పొందడం న్యాయం కాదు అన్నదే పెట్టుబడిదారీ సిద్ధాంతం. అంతేకాదు, వారసత్వ పన్ను అనేది సంపదపన్ను వసూలు పక్కాగా అమలు జరగడానికి తోడ్పడుతుంది. ఈ రెండు రకాల పన్నులనూ అమలు చేసినప్పుడే పన్నుల చట్రం నుండి ఆ అతి ధనవంతులు తప్పించుకోలేరు. కాని ఈ మధ్య ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు వారసత్వ పన్ను ప్రతిపాదనను చేస్తే (వామపక్షాలు ఎప్పటి నుంచో చేస్తున్నాయి) ఆయన మీద మొత్తం మన మీడియా యావత్తూ విరుచుకు పడిపోయింది. ఇక ప్రధాని నరేంద్ర మోడీ అయితే ఆ ప్రతిపాదనను దారుణంగా వక్రీకరించి హిందూ స్త్రీల తాళిబొట్లను లాగేసుకుని ముస్లింలకు అప్పగించడానికే కాంగ్రెస్ ఈ ప్రతిపాదన చేసిందంటూ ప్రచారానికి దిగారు! ఎన్‌పిఎఫ్ ప్రతిపాదనలో కేవలం వారసత్వ పన్ను విధించడం మాత్రమే కాదు, వారసత్వంగా సంక్రమించే సంపద మీద కూడా సీలింగు విధించాలని ఉంది. ప్రస్తుత పరిస్థితిలో దీనికి చాలా ప్రాధాన్యత ఉంది.

> ఎన్‌పిఎఫ్ ప్రతిపాదించిన విధంగా వారసత్వ పన్ను వ్యవస్థను సమూలంగా మార్చడం ఏ ప్రజాస్వామ్య దేశానికైనా చాలా అవసరం. నిజానికి ఈ మార్పు పెట్టుబడిదారీ సిద్ధాంతాన్ని బలపరుస్తుంది. కొన్ని ప్రత్యేక లక్షణాలు, నైపుణ్యాలు కలిగివున్న వాళ్ళకి అందుకు ప్రతిఫలంగా సంపదను సమకూర్చుకునే హక్కు ఉండాలే తప్ప ఆ ప్రత్యేకతలతో, నైపుణ్యాలతో నిమిత్తం లేకుండా కేవలం సంపన్నులకు సంతానంగా జన్మించినందు వల్ల ఆ తల్లిదండ్రుల సంపదపై హక్కు పొందడం న్యాయం కాదు అన్నదే పెట్టుబడిదారీ సిద్ధాంతం. అంతేకాదు, వారసత్వ పన్ను అనేది సంపదపన్ను వసూలు పక్కాగా అమలు జరగడానికి తోడ్పడుతుంది. ఈ రెండు రకాల పన్నులనూ అమలు చేసినప్పుడే పన్నుల చట్రం నుండి ఆ అతి ధనవంతులు తప్పించుకోలేరు.

ఇక పౌర సేవల కోసం ప్రభుత్వం చేసే ఖర్చు పెంచాలన్న ప్రతిపాదన కూడా చాలా ప్రాముఖ్యత కలిగి వుంది. విద్య, వైద్యం వంటి రంగాలను ప్రైవేటీకరించడం వలన కలుగుతున్న హాని అంతా ఇంతా కాదు. ఇది మన దేశపు స్వంత అనుభవం. ఐతే ఈ రంగాలలో ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం నయా ఉదారవాదానికి ఎంతమాత్రమూ అంగీకారం కాదు. ఈ రంగంలో ప్రైవేటు కార్పొరేట్లకు అపార లాభాలు వస్తున్నాయి. నిజానికి మన దేశంలో రైతుల ఆత్మహత్యలు ఆగకుండా కొనసాగడానికి ఈ రెండు రంగాలనూ ప్రైవేటీకరించడమే కారణం. తమ బిడ్డల విద్య కోసం, కుటుంబ సభ్యుల వైద్యం కోసం చేసిన అప్పులను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు చాలా ఎక్కువ.

ఇక నిత్యావసరాల ధరలపై సీలింగు విధించాలనే ప్రతిపాదన కూడా ముఖ్యమైనది. సామాన్య ప్రజల్ని ఇది ధరాభారం నుండి కాపాడుతుంది. కాని ఇది పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకం. నిజానికి పెట్టుబడిదారీ విధానం ధరలు తగ్గాలంటే డిమాండ్ తగ్గాలని, అందుకోసం ప్రజల కొనుగోలు శక్తి తగ్గాలని వాదిస్తుంది. మరింత నిరుద్యోగాన్ని పెంచితే అటు వేతనాలూ తగ్గి, ఇటు డిమాండూ తగ్గి ధరలు వాటంతట అవే తగ్గిపోతాయన్నది పెట్టుబడిదారీ సిద్ధాంతం. దీనికి భిన్నంగా నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని వామపక్షాలు ఎప్పటినుంచో చేస్తున్న డిమాండ్ ఇప్పుడు ఒక సంపన్న పెట్టుబడిదారీ దేశం ఫ్రాన్స్‌లో ప్రతిధ్వనిస్తోంది.

నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయం ఏమీ లేదంటూ చాలా కాలంగా పనికిమాలిన ప్రచారం సాగుతూనే వుంది. ఇప్పుడు ఎన్‌పిఎఫ్ ప్రతిపాదించిన కార్యక్రమం దానికి పూర్తిగా భిన్నంగా, ఒక కొత్త దనాన్ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఫ్రాన్స్ లోని బూర్జువా మీడియా, కొందరు రాజకీయవేత్తలు, నయా ఉదారవాదాన్ని సమర్థించేవారు మొదలు, పచ్చి మితవాదులు-అందరూ విరుచుకు పడుతున్నారు. ఈ కార్యక్రమం గనుక అమలులోకి వస్తే ఫ్రాన్స్ ఆర్థిక వ్యవస్థ యావత్తూ సర్వనాశనం అయిపోతుందంటూ ప్రజల్ని భయపెట్టే కథనాలు ప్రచారం చేస్తున్నారు. కాని ఇప్పటివరకూ ఒపీనియన్ పోల్స్‌లో ఎన్‌పిఎఫ్ 26 నుండి 28 శాతం వరకూ ప్రజల మద్దతు పొందుతున్నట్టు, పచ్చి మితవాది లీ పెన్ పార్టీకి 31 శాతం మద్దతు ఉన్నట్టు, మాక్రాన్ పార్టీకి 20 శాతం కన్నా తక్కువ మద్దతు ఉన్నట్టు తేలింది.

ఫాసిజాన్ని ఓడించడానికి తమ నడుమ ఉన్న అన్ని విభేదాలనూ పక్కనబెట్టి ఫ్రెంచి వామపక్ష పార్టీలు ఐక్యంగా ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. మెలెంకన్ తో దీర్ఘకాలంగా శత్రుత్వ వైఖరి కలిగివున్న సోషల్ డెమాక్రటిక్ పార్టీ నాయకుడు గ్లక్స్‌మన్ ఆ వైఖరిని విడనాడి ఎన్‌పిఎఫ్‌కు మద్దతు ప్రకటించాడు. ఒకవేళ ఎన్‌పిఎఫ్ గనుక గెలిస్తే తనకే ప్రధాని పదవి దక్కాలని పట్టు పట్టబోనని మెలెంకన్ ప్రకటించాడు. ఈ విధంగా తమ తమ పదవీ కాంక్షల్ని, సైద్ధాంతిక విభేదాలను సైతం పక్కనబెట్టి పచ్చి మితవాద శక్తులకు అధికారం దక్కకుండా చేయాలన్న పట్టుదలను వారంతా ప్రదర్శించడం గొప్ప విషయం.

నయా ఉదారవాద చట్రం పరిధిని అతిక్రమించి ఒక కొత్త మార్గాన ఆర్థిక వ్యవస్థను నడిపించాలన్న దృక్పథంతో రూపొందిన కొత్త కనీస ఉమ్మడి కార్యక్రమం అంతకన్నా గొప్ప విషయం. ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది పక్కన పెడితే, ఒక సంపన్న పెట్టుబడిదారీ దేశంలోనే నయా ఉదారవాద విధానాలకు ప్రత్యామ్నాయం ఈ విధంగా తలెత్తడం కొత్త ఆలోచనలకు తెర తీస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

జనవాక్యం

'స్పందన' ఎండమావేనా?

రాష్ట్ర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులకు సమస్యలు తీర్చమని విన్నవించుకునేదే స్పందన. కొత్త ప్రభుత్వం పేరు మార్చి స్పందనను 'మీ కోసం' అని పెట్టింది. సమస్యలు వెంటనే తీరుతాయేమో చూడాలి. ప్రజలు ఎంతో దూరం నుండి తమ సమస్యలకు పరిష్కారం వెంటనే దొరుకుతుందని, సంతోషంతో కలెక్టరు, తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్ళి అర్జీలు సమర్పిస్తారు. హమ్మయ్య నేటితో పరిష్కారమయ్యిందని అనుకుంటారు. నిజంగా పరిష్కారం అవుతుందా? కాదు. అది ఒక ఎండమావి లాంటిది. ఎందుకంటే తిరుపతి కలెక్టరు కార్యాలయములో 11.3.2024 నాడు వరదయ్యపాలెం మండలం బత్తుల వల్లమ్ గ్రామ దళితులు, గతంలో కల్కి అనే దొంగబాబా తమ భూములు ఆక్రమించాడని, ఇపుడు హైకోర్టు వారు కల్కి పిటిషన్ కొట్టేసింది కనుక, మా భూములు మాకు ఇప్పించండి అని కలెక్టర్‌కి స్పందనలో అర్జీ ఇచ్చారు. కార్యాలయం వారిచ్చిన రశీదులో 60 రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తామని ఉంది. అనగా వాళ్ళ సమస్య 11.5.2024 లోపు పరిష్కారం కావాలి. కాని పరిష్కారం కాలేదు. అదే సమస్యను పరిష్కరించమని అదే దళితులు ఈరోజు 'మీ కోసం'లో అర్జీ ఇచ్చారు. ఏం జరుగుతుందో చుడాలి. ఇకనైనా కొత్త ప్రభుత్వం వచ్చింది. కనుక ప్రజలు మార్పు ఆశిస్తున్నారు. సమస్య తీర్చని అధికారులపై చర్యలు ఉంటే తప్పక మార్పు వస్తుంది. పాలకులు పరిశీలించాలి.

- నార్నె వెంకట సుబ్బయ్య.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

కార్మిక హక్కుల కోసం బిజెపి సర్కారుతో ఢీ


సిహెచ్. నరసింగరావు

కేంద్రంలో బిజెపి తిరిగి అధికారం చేపట్టింది. అయితే ఇది సంకీర్ణ ప్రభుత్వమని మరువకూడదు. పార్లమెంట్ ప్రథమ సమావేశాలు ముగిశాయి. కేంద్ర క్యాబినెట్ తయారు చేసిన రాష్ట్రపతి ప్రసంగం, చర్చ జరిగాయి. ఉత్తర భారతదేశంలో కార్మిక-కర్షక పోరాటాల ఫలితంగా బిజెపికి లోక్‌సభలో 63 స్థానాలు తగ్గాయి. అయోధ్య రామ మందిరం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గం 'ఫైజాబాద్'లో బిజెపి ఓటమి ప్రతిపక్షాలకు నైతిక విజయం. ఎన్నికల తంతు ఏకపక్షంగా సాగింది. పెట్టుబడిదార్లు ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపికి రూ. వేల కోట్లు సమర్పించారు. ప్రతిపక్షాల కంటే బిజెపి అనేక రెట్లు ఎక్కువగా డబ్బు ఖర్చు చేసింది. మోడీతో సహా ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు చేసిన బిజెపి నాయకులను ఎన్నికల కమిషన్ అదుపులో పెట్టలేదు. ప్రధాన మీడియా బిజెపికి బాకాగా మారింది. ఈ ఆటంకాలు లేకుంటే బిజెపి గ్యారెంటీగా ప్రతిపక్షంలో ఉండేది. ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి బలం తగ్గింది. ప్రతిపక్షాల బలం పెరిగింది. బలహీనమైన బిజెపిని ఢీ కొట్టడానికి ఇది సరైన సమయం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్‌రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే లేదని చెప్పడం అంటే తర్వాత తప్పదని అర్థం కాదా? సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా తెలంగాణలో బిజెపి తప్ప మిగిలిన పార్టీలన్నీ పోరాటంలో ఉన్నాయి. జులై 10వ తేదీన దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే జరపాలని సిఐటియు పిలుపునిచ్చింది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యావత్తు కార్మికవర్గానికి వర్తించే కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చింది. సంఘాలు పెట్టకుండా, సమ్మెలు చేయకుండా కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించాలని లేబర్‌కోడ్‌లు తెచ్చింది. లేబర్‌కోడ్‌లు అమలు చేయాలని ఉత్తర్వులివ్వడానికి ఇప్పటి వరకూ భయపడింది. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఉత్తర్వులు ఇవ్వడానికి దస్త్రం దులిపింది. స్కీం వర్కర్లను...అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలి. విశాఖ స్టీల్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా ర్యాలీలు, సభలు జరుగుతాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కార్మికవర్గం మొదటిసారి తమ గళం విప్పుతున్నది.

జులై 10న ఆలిండియా డిమాండ్స్ డే



> అన్ని రంగాల్లో తమ పాత విధానాల కొనసాగింపే కన్పిస్తున్నది. కార్పొరేట్లకు అనుకూలత, కార్మిక రైతాంగంపై దాడి కొనసాగిస్తున్నది. గత పదేళ్లలో కార్పొరేట్లకు రూ. 17.4 లక్షల కోట్ల రాయితీలు కట్టబెట్టింది. జులై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో మరెన్ని రాయితీలు కార్పొరేట్లకు బహుమానంగా ప్రకటిస్తారో చూడాలి. గత పదేళ్లలోనూ బడ్జెట్ ముందు కార్మిక సంఘాలు ఇచ్చిన సూచనలన్నింటిని కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఒక్క సలహాను కూడా వినలేదు. పైగా అధికారంలోకి వచ్చిన వారంలోనే గత నెలలో ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని యజమానులకు భారీ రాయితీ ప్రకటించింది.

బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పినా చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు వ్యవహరిస్తున్నది. 'చార్ సౌ పార్' 400 సీట్లు దాటుతాయని ప్రచారం చేసినా ప్రజా సమస్యలపై కార్మిక, కర్షక పోరాటాలు బిజెపిని ఓడించాయి. అయినా బిజెపికి జ్ఞానోదయం కాలేదు. అన్ని రంగాల్లో తమ పాత విధానాల కొనసాగింపే కన్పిస్తున్నది. కార్పొరేట్లకు అనుకూలత, కార్మిక రైతాంగంపై దాడి కొనసాగిస్తున్నది. గత పదేళ్లలో కార్పొరేట్లకు 17.4 లక్షల కోట్ల రాయితీలు కట్టబెట్టింది. జులై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో మరెన్ని రాయితీలను కార్పొరేట్లకు బహుమానంగా ప్రకటిస్తారో చూడాలి. గత పదేళ్లలోనూ బడ్జెట్ ముందు కార్మిక సంఘాలు ఇచ్చిన సూచనలన్నింటిని కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఒక్క సలహాను కూడా వినలేదు. పైగా అధికారంలోకి వచ్చిన వారంలోనే గత నెలలో ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని యజమానులకు భారీ రాయితీ ప్రకటించింది. ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడంలో 6 మాసాలు జాప్యం చేస్తే ఆ యజమానులపై విధించే 25 శాతం జరిమానాను 5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు సకాలంలో చెల్లించే యజమానులు కూడా రాబోయే కాలంలో పి.ఎఫ్ చెల్లించరు. దేశమంతటా పెన్షన్ కోల్పోయిన రిటైర్డ్ కార్మికులు తీవ్రంగా పోరాడుతున్నారు. అలాగే రైతులు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి సంబంధించి తమ ఎన్నికల ప్రణాళిక 'ప్రజా గళం'లో ప్రకటించినవిగాని, ఇతర బిల్డింగ్, ట్రాన్స్‌పోర్ట్, 50 లక్షల మంది కనీస వేతనాలుగాని, కాంట్రాక్టు రెగ్యులరైజేషన్‌గాని ఏ ఒక్క విషయాన్ని నేటికీ ప్రకటించలేదు. 'ప్రజా గళం'లో ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం.

/ వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

కవిత్వం

అజ్ఞానమా...వర్ధిల్లు!

ఆవు చేలో మేస్తుంటే
దూడ గట్టున మేస్తుందా...?
ఏలిన వారు సన్యాసుల
కాళ్ల మొక్కుతుంటే...!
జనం బాబాల ముందు
బోర్లా పడకుండా వుంటారా...?
యథా రాజా తథా ప్రజా అని కదా...!
శ్రమ దోపిడిగాళ్ళ సిద్ధాంతం
పాలకుల అవసరాలే
ప్రజల ఆలోచనలుగా వర్ధిల్లాలి.
చెప్పాడు కౌటిల్యుడు
పాలితుల అజ్ఞానమే
ప్రభువులకు పెట్టుబడి
వక్కాణించాడు మనువు
విద్వేషం రగిలిస్తేనే
అధికారం చేజిక్కుతుంది
ఉటంకించాడు గోల్వాల్కర్
ఒకే తాను గుడ్డలు వీరు
ఒకే పాదు మొక్కలు వీరు
ఉల్లి పువ్వుకు మల్లి వాసన వుండనట్టే...!
విధ్వంసకులకు ఉదాత్త బుద్ధి అబ్బదు
టన్నుల కొద్దీ అజ్ఞానం కుమ్మరించి
అధికారం వెలగబెట్టడమే వ్యూహం
బళ్ల కొద్దీ మౌఢ్యాన్ని పంపిణీ చేసి
పెత్తనం చెలాయించడమే ఎజెండా
జనం మతులు పోగొట్టడానికి
పరలోక భ్రమలు పెంచడానికి
ఇప్పుడు మత పాలకులకు కావాలి
సందుకొక బాబా...!
గొందికొక స్వామీజీ...!

- జి.వి.ఎన్. చలపతి,
విశాఖపట్నం

ప్రజాశక్తి
www.prajasakti.com

సినిమాల్లో వైకల్యాన్ని అవహేళన చేయొద్దు !

- దీనివల్ల వివక్ష మరింత పెరుగుతుందని సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : సినిమాల్లో, విజువల్ మీడియాలో వికలాంగులను మూస పద్ధతిలో చిత్రీకరించడం వివక్షను శాశ్వతం చేస్తోందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. వికలాంగులను ఇలా అపహాస్యం చేయడం లేదా అపోహలకు గురిచేసేలా వ్యవహరించడం కన్నా వారి వైకల్యాలకు సంబంధించిన ప్రాతినిధ్యాన్ని మరింత కచ్చితమైన రీతిలో తెరపై చూపించాలని సూచించింది. వికలాంగులకు ఒక ముద్ర వేసేటువంటి పదజాలాన్ని ఉపయోగించవద్దని జస్టిస్ జె.బి.పర్దివాలా సూచించారు. సోనీ పిక్చర్స్ తీసిన 'అనఖ్ మిచోలి' చిత్రంలో వికలాంగులను చూపించిన తీరును సవాలు చేస్తూ సామాజిక కార్యకర్త నిపున్ మల్హోత్రా పిటిషన్ వేశారు. దానిపై సుప్రీం సోమవారం విచారణ జరిపి, తీర్పు వెలువరించింది. వికలాంగుల పట్ల ఈ రీతిలో వివక్షను ప్రదర్శించడం వల్ల వారి గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లుతుందని కోర్టు అభిప్రాయపడింది. చారిత్రకంగా కూడా వికలాంగులపై ఈ అణచివేత ధోరణి కొనసాగుతూనే వుందని పేర్కొంది. సినిమాల్లో కామెడీని పండించడానికి వీరిని వాడుకుంటున్నారంటూ సుప్రీం బెంచ్ తన తీర్పులో ఆందోళన వ్యక్తం చేసింది.

మాస్కో వెళ్తారు కానీ మణిపూర్ వెళ్లరు?

- మోడీని ప్రశ్నించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి మాస్కో వెళ్లే తీరిక ఉంది కానీ అల్లర్లతో అట్టుడికిన మణిపూర్ వెళ్లడానికి తీరిక చిక్కలేదని కాంగ్రెస్ ఎత్తిపొడిచింది. మణిపూర్‌లో హింస ప్రజ్వరిల్లిన తర్వాత తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అక్కడికి మూడుసార్లు వెళ్లారని గుర్తు చేసింది. మణిపూర్ సందర్శనకు కొద్ది గంటలు కేటాయించడానికి కూడా ప్రధాని విముఖంగా ఉన్నారని విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విలేకరులతో మాట్లాడుతూ 'ప్రధాని మాస్కో వెళ్లారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత అస్సాం, మణిపూర్ పర్యటనలో ఉన్నారు' అని చెప్పారు. గత సంవత్సరం మే 3వ తేదీన మణిపూర్‌లో అల్లర్లు ప్రారంభమయ్యాయని, తీవ్ర సంక్షోభం నెలకొని ఉన్నప్పటికీ ఆ రాష్ట్రానికి వెళ్లేందుకు ప్రధానికి కొన్ని గంటల సమయం కూడా దొరకడం లేదని, అసలు అక్కడికి వెళ్లే ఉద్దేశం ఆయనకు లేదని జైరాం రమేష్ తెలిపారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీజేపీకి చెందిన వ్యక్తే అయినప్పటికీ ఆయనను, ఆ రాష్ట్రానికి చెందిన ఇతర రాజకీయ నేతలను, ప్రజా ప్రతినిధులను మోడీ ఇప్పటి వరకూ కలవలేదని జైరాం రమేష్ చెప్పారు.

ప్రధాని రాజీనామాను తిరస్కరించిన మాక్రాన్

- వారసులొచ్చేదాకా పదవిలో కొనసాగాలని సూచన

పారిస్ : పార్లమెంటు ఎన్నికల్లో అధికారపార్టీ ఓటమి పాలవడంతో ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియెల్ అత్తల్ తన పదవికి చేసిన రాజీనామాను అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ సోమవారం తిరస్కరించారు. వారసులొచ్చేదాకా ఆ పదవిలో కొనసాగాలని కోరారు. పారిస్ ఒలింపిక్స్‌కు మరో మూడు వారాలు కూడా వ్యవధి లేనందున దేశ సుస్థిరత దృష్ట్యా పదవిలో కొనసాగాలని మాక్రాన్ కోరారు. ఎన్నికైన తరువాత ఇన్ని రోజుల్లో ప్రభుత్వం ఏర్పడాలని ఫ్రెంచ్ రాజ్యాంగంలో ఎక్కడా పేర్కొనకపోవడంతో హంగ్ పార్లమెంటు నేపథ్యంలో కొత్త సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు కొంత ఆలస్యమయ్యే అవకాశముంది. ఏడు మాసాల క్రితమే మాక్రాన్ అత్తల్‌ను ప్రధానిగా నియమించారు. ఆకస్మికంగా ఎన్నికలకు పిలుపివ్వాలని మాక్రాన్ తీసుకున్న నిర్ణయంతో తాను ఏకీభవించడం లేదని అత్తల్ ఆదివారం స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో జరిగిన యురోపియన్ యూనియన్ ఎన్నికల్లో లీపెన్ నేతృత్వంలోని ఫాసిస్టు పార్టీ అధిక స్థానాలు సాధించిన నేపథ్యంలో ఫ్రాన్స్ పార్లమెంటును రద్దు చేసి ఆకస్మిక ఎన్నికలకు మాక్రాన్ పిలుపునిచ్చారు. తన అధికారాన్ని మరింత సుస్థిరం చేసుకునే ఆలోచనతో తీసుకున్న ఈ చర్య ప్రతికూల ఫలితాన్ని ఇచ్చింది.

లీకేజీ నిజం!

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు, ఈ ఏడాది ఏకంగా 67 మంది అభ్యర్థులు వంద శాతం మార్కులు సాధించారన్నారు.

పేపర్ లీక్, ఒఎంఆర్ షీట్‌లో అవకతవకలు, ఒకరికి బదులుగా వేరొకరు పరీక్ష రాయడం, మోసం చేయడం వంటి అనేక అక్రమాలు జరిగినందున పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాదాపుగా 30 పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జె.బి.పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన బెంచ్ సోమవారం విచారించింది. పరీక్షను రద్దు చేయడం వల్ల ప్రతికూల ఫలితాలు ఏర్పడతాయని కేంద్రం, ఎన్‌టిఎ కోర్టుకు తెలియజేశాయి. పెద్దఎత్తున పరీక్ష విశ్వసనీయత దెబ్బతిందని నిరూపించడానికి ఎలాంటి సాక్ష్యాధారాలు లేనందున నిజాయితీగా పరీక్ష రాసిన లక్షలాదిమంది అభ్యర్థుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటాయని పేర్కొన్నాయి. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్, ఇతర సంబంధిత కోర్సుల ప్రవేశానికి ఎన్‌టిఎ నీట్ యుజిని నిర్వహించింది.

ముంబయిని ముంచెత్తిన వానలు

- అనేక ప్రాంతాలు జలమయం
- రైళ్లు, విమానాలు రద్దు
- పాఠశాలలకు సెలవులు
- మరో రెండు, మూడు రోజులు భారీ వర్షాలు : ఐఎండి హెచ్చరిక

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఆదివారం, సోమవారం కురిసిన వర్షాలతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. రైల్వే ట్రాక్‌లపై నీరు చేరడంతో రైలు సేవలకు ఆటంకం ఏర్పడింది. అనేక సబర్బన్ సరీస్సులను రద్దు చేశారు. పలు రైళ్లను దారి మళ్లించారు. ముంబయితోపాటు మహారాష్ట్రలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయి. ముంబయిలోనే కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి 1 నుండి సోమవారం ఉదయం 7 గంటల వరకు ఆరుగంటల వ్యవధిలో రికార్డు స్థాయిలో 300 మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం ప్రకటించింది. మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. సోమవారం పలు ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. థానేలో నీట మునిగిన రిసార్ట్ నుంచి 49 మంది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి. పాల్ఘర్‌లో వరదలో చిక్కుకున్న 26 మందిని గ్రామస్థులు రక్షించారు.

50 విమాన సర్వీసులు రద్దు

భారీ వర్షాలతో విమానాశ్రయ కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. సుమారు 50 విమాన సర్వీసులను రద్దు చేశారు. ముంబయి, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లో అన్ని విద్యాసంస్థలకు రాష్ట్రప్రభుత్వం సెలవు ప్రకటించింది. వర్షాల కారణంగా పలువురు సభ్యులు, అధికారులు విధాన్ భవన్‌కు రాకపోవడంతో మహారాష్ట్రలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) కంట్రోల్ రూమ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ముంబయి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో 30కు పైగా జంతువులను రక్షించారు. ముంబయిలోని పోవై సరస్సు భారీ వర్షాలకు పొంగిపొర్లుతుందని అధికారులు తెలిపారు. ఈ సరస్సును పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగిస్తారు. భారీ వర్షాలలకు రాయ్‌గఢ్ కోటను ఈ నెల 31 వరకూ మూసివేయనున్నారు. కొంకణ్ ప్రాంతంలోని రాయగఢ్ జిల్లాలో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను ముందు జాగ్రత్త చర్యగా మోహరించారు.

వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రత్యేకం

- మాస్కో పర్యటనకు ముందు మోడీ వ్యాఖ్య



మాస్కో : తన మిత్రుడు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో పూర్తి స్థాయిలో ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలపై చర్చిస్తానని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. రష్యాతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రత్యేకమైనదని వ్యాఖ్యానించారు. 22వ వార్షిక సదస్సు కోసం రెండు రోజుల పర్యటనకై మోడీ సోమవారం బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఇంధనం, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, విద్య, సంస్కృతి. పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించనున్నట్లు చెప్పారు. ఉక్రెయిన్‌లో యుద్ధం, భవిష్యత్ శాంతి ప్రక్రియ కూడా వీరి ఎజెండాలో వున్నట్లు తెలుస్తోంది. వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకుంటామన్నారు. ఈ ప్రాంతం శాంతియుతంగా, సుస్థిరంగా అభివృద్ధి చెందడానికి మద్దతునిచ్చే పాత్ర పోషించాలని భారత్ భావిస్తోందని చెప్పారు. మాస్కో విమానాశ్రయంలో మోడీకి సాదర స్వాగతం లభించింది. ఉజ్బెకిస్తాన్‌లో ఎస్‌సిఓ సమావేశాల సందర్భంగా 2022లో భేటీ అయిన తర్వాత మొదటిసారిగా ఇరువురు నేతలు మళ్లీ ఇప్పుడే సమావేశమవుతున్నారు. ఇది యుద్ధాల శకం కాదని ఆనాడు వ్యాఖ్యానించిన మోడీ తాజాగా ఉక్రెయిన్‌పై ఏ విధమైన వ్యాఖ్యలు చేస్తారనేది చూడాల్సి ఉంది. గత నెలలో జి-7 సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో కూడా మోడీ భేటీ అయ్యారు. భారత్-రష్యా సంబంధాల భవిష్యత్‌పై కార్యాచరణను నిర్దేశించేలా సంయుక్త దార్శనికతా ప్రకటన వెలువడే అవకాశముందని భావిస్తున్నారు.

ఆర్మీ వాహనంపై ఉగ్రదాడి

- ఐదుగురు సైనికులు మృతి
- ఆరుగురికి తీవ్రగాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో సోమవారం జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు మరణించగా, మరో ఆరుగురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో బద్నోటా గ్రామం సమీపానికి వచ్చిన ఆర్మీ పెట్రోలింగ్ వాహనాలపై ఉగ్రవాదులు అకస్మాత్తుగా దాడికి దిగారు. రహదారికి ఇరు వైపుల నుంచి ఉగ్రవాదులు కాల్పులకు దిగినట్లు ప్రాథమిక సమాచారం ప్రకారం తెలుస్తోంది. సైన్యానికి చెందిన 9 కార్ప్స్ (రైజింగ్ స్టార్ కార్ప్స్) వాహనాలు పెట్రోలింగ్‌కు వచ్చిన సమయంలో ఈ దాడి జరిగింది. ఒకవైపు కొండ, మరోవైపు ఏటవాలు ఉన్న ప్రదేశంలో ఈ దాడి జరగడంతో ఉగ్రవాదుల ఉనికిని వెంటనే గుర్తించలేకపోయారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ఒక ట్రక్కు తీవ్రంగా దెబ్బతింది. ఆర్మీ వెంటనే ఎదురు కాల్పులు ప్రారంభించింది. ఆ ప్రదేశానికి అదనపు బలగాలను తరలించారు. ఎలైట్ పారా ట్రూపర్లను స్థలానికి పంపారు. గాయపడిన సైనికులను కథువా ఆసుపత్రికి తరలించారు. 2016 జులై 8న దక్షిణ కాశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమైన హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్ వనీ వర్ధంతి నేపథ్యంలో ఈ ఉగ్రదాడి జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. జమ్ముకాశ్మీర్‌లో గత 48 గంటల్లో ఇది నాల్గోవ ఉగ్రవాద సంబంధిత ఘటన. జులై 6, 7 తేదీల్లో దక్షిణ కాశ్మీర్‌లోనే జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లల్లో ఆరుగురు ఉగ్రవాదులు, ఇద్దరు సైనికులు మరణించారు. శనివారం రాజౌరిలో జరిగిన ఉగ్రదాడిలో ఒక సైనికుడు తీవ్రంగా గాయపడ్డారు. జూన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లల్లో మొత్తంగా ఐదుగురు ఉగ్రవాదులు మరణించగా, ఒక భద్రతా సిబ్బంది మరణించారు. ప్రయాణికుల బస్సుపై గత నెల 9న జరిగిన ఉగ్రదాడిలో తొమ్మిదిమంది సాధారణ పౌరులు మరణించారు.

లెఫ్ట్ చారిత్రిక విజయం

- ఫ్రెంచ్ పార్లమెంట్‌లో అతి పెద్ద కూటమిగా ఆవిర్భావం
- మితవాద లీపెన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

పారిస్: ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో ప్రధాన మంత్రి పదవికి తన అభ్యర్థిని స్పష్టంగా ప్రకటించలేని అనిశ్చిత స్థితి నెలకొంది. సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు ఇతర పార్టీలతో సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. ఆదివారం జరిగిన రెండో రౌండ్ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొత్తం 577 స్థానాలున్న పార్లమెంటులో సాధారణ మెజార్టీకి అవసరమైన 289 సీట్లు ఏ కూటమికి లభించకపోయినా అతిపెద్ద కూటమిగా న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) ఏర్పడింది. మొదటి రౌండ్‌లో 28 శాతానికి పైగా ఓట్లతో రెండో స్థానంలో ఉన్న ఎన్‌పిఎఫ్ రెండవ రౌండ్ తరువాత 182 సీట్లు గెలుచుకుని అగ్ర స్థానంలో నిలిచింది. మొదటి రౌండ్‌లో 33 శాతానికిపైగా ఓట్లతో మొదటి స్థానంలో ఉన్న మెరీన్ లీపెన్ నేతృత్వంలోని నేషనల్ ర్యాలీ కూటమి రెండో రౌండ్ తరువాత కేవలం 143 స్థానాలతో మూడవ స్థానానికి పడిపోయింది. మొదటి రౌండ్‌లో 21 శాతం ఓట్లతో మూడవ స్థానంలో ఉన్న మాక్రాన్ రినైజాన్స్ పార్టీ నేతృత్వంలోని కూటమి రెండవ రౌండ్‌లో అనూహ్యంగా పుంజుకుని రెండోస్థానానికి ఎగబాకింది. ఈ ఫలితాలు నియో ఫాసిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ అని విశ్లేషకులు పేర్కొన్నారు. లీపెన్ మాత్రం తన పార్టీ గత సారికన్నా సీట్లను రెట్టింపు చేసుకుందని అన్నారు. అంతిమ విజయం ఆలస్యమైనా మాదేనని ఆమె చెప్పుకున్నారు.

న్యూ పాపులర్ ఫ్రంట్‌లో భాగస్వామిగా ఉన్న ఎల్‌ఎఫ్ఐ గ్రూపునకు 74 సీట్లు వచ్చాయి. ఈ కూటమిలోని మరో భాగస్వామి సోషలిస్టు గ్రూపు 59 సీట్లు సాధించి దాదాపు ఎల్‌ఎఫ్ఐ గ్రూపునకు దగ్గరగా వచ్చింది. సోషలిస్టులు గతసారి కన్నా 30 సీట్లు అధికంగా సాధించడం విశేషం. మరో భాగస్వామి గ్రీన్స్ పార్టీ 28 సీట్లు సాధించింది. ఆ పార్టీకి గత సారికన్నా అయిదు సీట్లు మాత్రమే అదనంగా వచ్చాయి. ఇంకో భాగస్వామి కమ్యూనిస్టు పార్టీకి తొమ్మిది సీట్లు వచ్చాయి. వీరు గాకుండా లెఫ్ట్ ఇండిపెండెంట్ అభ్యర్థులు 13 స్థానాల్లో గెలిచారు.

నేషనల్ ర్యాలీ నేతృత్వంలోని కూటమిలో లీపెన్ పార్టీ (ఆర్‌ఎన్)కి ఈ సారి 89 సీట్లు వచ్చాయి. మిగతావి ఆ కూటమిలోని ఇతర భాగస్వాములకు లభించినవే.

రెండో రౌండ్‌లో ఎలాగైనా ఫాసిస్టులను అధికారానికి దూరంగా ఉంచాలన్న ఉద్దేశంతో మాక్రాన్ రినైజాన్స్ పార్టీ నేతృత్వంలోని కూటమి , లెఫ్ట్ కూటమి 'వ్యూహాత్మక ఉపసంహరణలు' కు సంబంధించి ఒక అవగాహనకు వచ్చాయని స్థానిక మీడియా పేర్కొంది. ఫాసిస్టు వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూడడం కోసం మాక్రాన్ పార్టీ 200 మంది అభ్యర్థులను పోటీ నుంచి విరమింపజేసిందని, అలాగే ఎన్‌పిఎఫ్ కూడా కొంత మందిని ఉపసంహరింపజేసిందని మీడియా పేర్కొంది. ఫ్రెంచ్ ఎన్నికలను రెండు రౌండ్లలో నిర్వహించడం చాలా కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్నది. రాజ్యాంగం నిర్దేశించినదాని ప్రకారం మొదటి రౌండ్‌లో 'సింగిల్ కానిస్టిట్యుయెన్సీ డైరెక్ట్ ఎలక్షన్' వుంటుంది. ఇందులో పోలైనవాటిలో సగానికిపైగా ఓట్లు తెచ్చుకున్నవారే విజేతలుగా నిలుస్తారు. ఒక వేళ ఎవరికీ అన్ని ఓట్లు రాని పక్షంలో 12.5 శాతం ఓట్లు తెచ్చుకున్నవారిని రెండో రౌండ్ ఎన్నికల బరిలో ప్రవేశిస్తారు. మొదటి రౌండ్‌లో ఆ విధంగా 76 మంది అభ్యర్థులు గెలవగా అందులో నేషనల్ ర్యాలీ కూటమికి చెందినవారు 37 మంది ఉండగా, లెఫ్ట్ కూటమికి చెందిన అభ్యర్థులు 32 మంది ఉన్నారు.

సిపిఎం అభినందనలు

ఫ్రాన్స్ పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష కూటమి అతిపెద్ద కూటమిగా అవతరించడంపై సిపిఎం హర్షం వ్యక్తం చేసింది. ఫ్రాన్స్ వామపక్షాలకు, నేతలకు అభినందనలు తెలియచేసింది. న్యూ పాపులర్ ఫ్రంట్ ఎక్కువ సీట్లను గెలుచుకుంది. కేవలం మూడు వారాల క్రితమే ఏర్పడిన ఈ న్యూ పాపులర్ ఫ్రంట్‌లో కమ్యూనిస్టు పార్టీ, మెలంకన్ నేతృత్వంలోని లా ఫ్రాన్స్ ఇన్‌సోమైజ్, సోషలిస్టు పార్టీ, జనరేషన్ ఎస్, యూకలాజిస్ట్స్, ప్లేస్ పబ్లిక్ పార్టీలు వున్నాయి. కొద్ది వారాల క్రితమే ఏర్పడినా అనతి కాలంలోనే నయా ఉదారవాద సంస్కరణలకు వ్యతిరేకంగా బలమైన వేదికగా ఈ ఫ్రంట్ మారింది. పాలస్తీనా అనుకూల ఫ్రంట్‌గా నిలిచింది. అధ్యక్షుడు మాక్రాన్ పార్టీని, మితవాద లీపెన్ పార్టీని ఓడించింది. ఇది వామపక్షాలకు గుర్తుంచుకోదగిన, గణనీయమైన విజయమని సిపిఎం వ్యాఖ్యానించింది.

కొనసాగుతున్న ఇజ్రాయిల్ నరమేధం

- గాజాలో 24గంటల్లో 40మంది మృతి

గాజా : అడ్డూ అదుపు లేకుండా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంతో గత 24గంటల్లో 40మంది మరణించారు. 75మందికి పైగా గాయపడ్డారు. ప్రజలందరూ ఖాళీ చేయాల్సిందేనని ఇజ్రాయిల్ ఆర్మీ తాజాగా ఆదేశాలు జారీ చేయడంతో గాజాలో పలు ప్రాంతాల్లోని పాలస్తీనియన్లు ఎక్కడకు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. నిరంతరాయంగా కొనసాగుతున్న దాడుల నేపథ్యంలో ఆదివారం రాత్రి కాళ రాత్రని హమాస్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ బలగాలు దాడులను ముమ్మరం చేశాయి. పౌరులపై శతఘ్ని గుళ్ల వర్షం కురిసిందని, వారు అక్కడ నుండి పారిపోయేలా ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని హమాస్ అధికారి, పొలిటికల్ బ్యూరో సభ్యుడు హుసమ్ బద్రన్ విమర్శించారు. కాల్పుల విరమణపై ఈజిప్ట్, కతార్‌ల్లో ఈ వారం చర్చలు జరగవచ్చని భావిస్తున్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలపై తాము సానుకూలంగా స్పందించామని, ఇక బంతి నెతన్యాహు కోర్టులో వుందని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఆపాలని అమెరికా ప్రభుత్వం నిజంగా కోరుకుంటే కాల్పుల విరమణ జరిగేలా నెతన్యాహుపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు. నెతన్యాహును ప్రధానిగా కూర్చోబెట్టరాదని, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో నేరస్తుడిగా కూర్చోబెట్టాలని, అదే తన స్థానమని విమర్శించారు. నైతిక విలువలు, మానవత్వం గురించి పదే పదే చెప్పే అంతర్జాతీయ సంస్థల బూటకత్వం, ద్వంద్వ ప్రవృత్తి బయటపడుతోందని, ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నారని విమర్శించారు.

పశ్చిమ రఫా నగరంలో జరిగిన కాల్పుల్లో నలుగురు మరణించారని పాలస్తీనా మీడియా తెలిపింది. గాజాలోని పలు ప్రాంతాల్లో ప్రజలను వెళ్లిపోవాల్సిందిగా ఆర్మీ ఆదేశాలు జారీ చేసింది. వారందరినీ దక్షిణ గాజాలోని అల్ మవసి ప్రాంతంలో మానవతా జోన్ దగ్గరకు వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. గాజా దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో సోమవారం ఉదయం కూడా దాడులు జరిగాయి. ఇప్పటికి తొమ్మిది నెలలుగా జరుగుతున్న ఈ దాడుల్లో 38,193 మంది మరణించగా, 87,903 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మరణించిన వారిలో 15,983 మంది పిల్లలు కాగా, 10,637మంది మహిళలని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

అస్సాంలో ఉధృతంగా వరదలు

- 28 జిల్లాల్లో 23 లక్షల మందిపై ప్రభావం

గౌహతి : అస్సాంలో వరదల పరిస్థితి సోమవారం నాటికి కూడా తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో అనేక నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయని అస్సాం ప్రభుత్వం ఒక అధికారిక బులెటిన్‌లో తెలిపింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపానులు వంటి కారణాలతో 78 మంది మరణించారు. వారిలో వరదల కారణంగానే 66 మంది మరణించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లోని 3,446 గ్రామాల్లో సుమారు 23 లక్షల మందిపై వరదలు ప్రభావం చూపుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 68,432 హెక్టార్ల పంట భూములు ముంపునకు గురయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 269 సహాయక శిబిరాల్లో 53,689 మంది తలదాచుకుంటున్నారు.

రెండోరోజూ సాగిన పూరీ రథయాత్ర

పూరి : ప్రపంచ ప్రసిద్ధి పొందిన పూరిలో జగన్నాథ రథయాత్ర రెండోరోజైన సోమవారం కూడా కొనసాగింది. సోమవారం యాత్రలో కూడా లక్షలాది మంది పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన యాత్ర సూర్యాస్తమయం తరువాత బొడొదండొ వద్ద నిలిపివేశారు. సోమవారం ఉదయం మళ్లీ యాత్ర ప్రారంభయింది. గుండిచా మందిరం వద్దకు చేరుకున్నాయి. జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మరణించగా, దాదాపు 130 మంది గాయపడ్డారని అధికారులు సోమవారం వెల్లడించారు. పూరీ యాత్రలో బలభద్రుడు రథం లాగుతున్న సమయంలో భారీ జనంలో ఊపిరాడక బోలంగిర్ జిల్లాకు చెందిన వ్యక్తి మరణించినట్లు చెప్పారు. కొంతమంది పోలీసు సిబ్బందితో సహా 130 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరికి వివిధ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స అందించినట్లు చెప్పారు. మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల పరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఝార్సుగూడ జిల్లాలో కుకుజంఘ గ్రామంలో ఆదివారం నిర్వహించిన రథయాత్రలో శ్యామ్ సుందర్ కిషన్ మరణించాడు. రథాన్ని లాగుతుండగా ప్రమాదవశాత్తూ కిందపడిపోవడంతో రథ చక్రాలు అతనిపై నుంచి వెళ్లాయి.

ఢిల్లీ పోలీసుల ఎఫ్ఐఆర్‌పై తీవ్రంగా స్పందించిన మహువా మొయిత్రా

న్యూఢిల్లీ : తనపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై టిఎంసి ఎంపి మహువా మొయిత్రా తీవ్రంగా స్పందించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) చైర్‌పర్సన్ రేఖాశర్మ గతంలో సోషల్ మీడియాలో చేసిన పోస్టులను గుర్తు చేస్తూ 'కొత్త చట్టాల ప్రకారం మరొక సీరియల్ క్రిమినల్‌పై దయచేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయండి' అని ఢిల్లీ పోలీసుల్ని కోరారు. తక్షణమే తనను అరెస్టు చేయాలనుకుంటే వచ్చే మూడు రోజులు తాను నాడియాలోనే ఉంటానని కూడా పోలీసులకు వెల్లడించారు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను మూగవాడని, సోనియా గాంధీ - లాలూ ప్రసాద్ 'పర్ఫెక్ట్ కపుల్' అని రేఖాశర్మ చేసిన పోస్టులను, కేజ్రీవాల్, ఆయన భార్యకు వ్యతిరేకంగా చేసిన పోస్టులను స్క్రీన్ షాట్ చేశారు. ఎన్‌సిడబ్ల్యు చైర్‌పర్సన్ రేఖాశర్మపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే అభియోగాలతో మహువా మొయిత్రాపై ఢిల్లీ పోలీసులు ఆదివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో తొక్కిసలాట ప్రాంతం సందర్శనకు వచ్చిన రేఖాశర్మకు ఇతరులు గొడుగు పట్టుకున్న వీడియోను ఉద్దేశిస్తూ.. రేఖాశర్మ తన గొడుగును ఎందుకు పట్టుకోలేదని కొంతమంది సోషల్ మీడియాలో ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ 'ఆమె (రేఖాశర్మ) చేతులు తన బాస్ పైజామాను పట్టుకోవడంలో బిజీగా ఉన్నాయి' అని మహువా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఈ నెల 5న ఢిల్లీ పోలీసులకు ఎన్‌సిడబ్ల్యు ఫిర్యాదు చేసింది. చర్యలు తీసుకోవాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కూడా లేఖ పంపింది.

పెద్దిరెడ్డి నిర్మాణాలపై కఠిన చర్యలొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

తిరుపతి, ఎంఆర్ పల్లి వార్డు నెంబర్ 23లో పలు సర్వే నెంబర్లల్లోని 4.82 ఎకరాల భూమి, అందులో జరిగే నిర్మాణాల్లో అధికారులు కఠిన చర్యలు తీసుకోరాదని హైకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అధికారులు జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు జారీ చేయాలంటూ వైసిపి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరులు మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి భార్య, స్వర్ణలత ఇతరులు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బి కృష్ణమోహన్ విచారణ జరిపారు. సదరు భూమిలోని రోడ్డు, గేట్, ఇతర నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోరాదని ఆదేశించారు. అధికారులు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. విచారణను ఈ నెల 10కి వాయిదా వేశారు.

పెద్దిరెడ్డికి 2ప్లస్2 భద్రత

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి 2ప్లస్2 భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి ఆదేశించారు. మంత్రిగా ఉన్నప్పుడు 5ప్లస్5 భద్రత ఉండేదని, దీనిని రద్దు చేశారంటూ పెద్దిరెడ్డి వేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. భద్రతను 1ప్లస్1కు కుదిరించారని, పిటిషనర్‌కు ప్రాణహాని ఉందని న్యాయవాది చెప్పారు. పెద్దిరెడ్డికి ఎలాంటి ప్రాణహాని లేదని ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో పెద్దిరెడ్డి కొనసాగుతున్నారని, ఎస్‌ఆర్‌సి నివేదిక వచ్చేంత వరకు 2ప్లస్2 భద్రత కల్పించాలని ఆదేశించారు. తనకు 4ప్లస్4 భద్రత కొనసాగించాలని వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను కూడా న్యాయమూర్తి విచారణ జరిపారు. ఎజి వాదిస్తూ, ఎంపికి 2ప్లస్2 భద్రత పొందేందుకు వీలుందన్నారు. ఈ కేసు విచారణ కూడా 2 వారాలకు వాయిదా వేశారు.

ఎమ్మెల్సీ ఖాళీ అయినట్లు నోటిఫికేషన్ ఇవ్వొద్దు

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ వైసిపి విప్ లేళ్ల అప్పిరెడ్డి చేసిన ఫిర్యాదు ఆధారంగా తనపై శాసనమండలి ఛైర్మన్ అనర్హత వేటు వేస్తూ గత జూన్ 15న జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. మండలి ఛైర్మన్ ఉత్తర్వులను కొట్టివేయాలని, ఎమ్మెల్సీగా కొనసాగించేలా ఉత్తర్వులివ్వాలని కోరారు. స్థానిక సంస్థల కోటా కింద తన స్థానం ఖాళీ అయినట్లుగా నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇసికి ఉత్తర్వులు ఇవ్వాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ చీమలపాటి రవి విచారణ జరిపారు. పిటిషనర్‌పై అనర్హత వేటు వేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయినట్లుగా నోటిఫికేషన్ ఇవ్వొద్దని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. శాసన మండలి కార్యదర్శి, ట్రిబ్యునల్ ఛైర్మన్ హోదాలో మండలి ఛైర్మన్, విప్ అప్పిరెడ్డి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను ఆరు వారాలకు వాయిదా వేశారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి : లేళ్ల అప్పిరెడ్డి

టిడిపి ఆఫీసుపై దాడి నేపథ్యంలో పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి.. హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు వివరాలను అందజేయాలని పోలీసులను జస్టిస్ వక్కలగడ్డ రాధాకృష్ణ కృపాసాగర్ ఆదేశించారు. మంగళగిరి, ఆత్మకూరులోని టిడిపి కేంద్ర కార్యాలయంపై 2021లో దాడి జరిగిన కేసులో పోలీసులు లేళ్ల అప్పిరెడ్డిని కూడా నిందితునిగా చేర్చారు. పలువురిని అరెస్టు కూడా చేశారు. అప్పిరెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వాలని సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. మధ్యంతర ఉత్తర్వులు వద్దని ప్రభుత్వ న్యాయవాది కృష్ణారెడ్డి కోరారు. విచారణను ఈ నెల 10కి వాయిదా పడింది.

కొడాలి నానికి 41ఏ నోటీసులివ్వండి

మాజీ మంత్రి కొడాలి నానికి సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సిఆర్‌పిసి సెక్షన్ 41ఏ కింద నోటీసు ఇచ్చి కేసు దర్యాప్తు చేయాలని గుడివాడ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను ఇక్కడ కూడా అమలు చేయాలంది. కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించి విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ విఎస్ కృపాసాగర్ ఆదేశాలు జారీ చేశారు. తమతో కొడాలి నాని బలవంతంగా రాజీనామాలు చేయించారని పలువురు వలంటీర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ కొడాలి నాని వేసిన పిటిషన్‌లో పై ఉత్తర్వులను జారీ చేశారు.

మణిపూర్ ప్రజల మొర ఆలకించండి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నా మద్దతిచ్చేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. హింస చెలరేగిన తర్వాత తాను మణిపూర్‌లో పర్యటించడం ఇది మూడోసారని, పరిస్థితిలో కొంతైనా మెరుగుదల వస్తుందని ఆశించానని, ఇంకా పరిస్థితి ఏమాత్రం మెరుగవలేదని విమర్శించారు. రాష్ట్రం రెండుగా చీలిపోయిందని, వేల కుటుంబాలకు నష్టం వాటిల్లిందని, ఆస్తులు ధ్వంసమయ్యాయని చెప్పారు. హింస, ద్వేషం ఎటువంటి పరిష్కారాన్నీ చూపవని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మణిపూర్ పిసిసి అధ్యక్షులు కెయిశం మేఘ చంద్ర, సిఎల్‌పి నేత ఒ.ఇబోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తొలుత అస్సాంలోని సిల్చార్‌కు వెళ్లిన రాహుల్ గాంధీ, అక్కడ వరద బాధితులను పరామర్శించారు.. అటు నుంచి రోడ్డు మార్గం గుండా మణిపూర్‌లో జిరిబామ్‌కు చేరుకున్నారు.

డిఎస్‌సికి ఉచిత కోచింగ్

- ముఖ్యమంత్రికి కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు హాస్టల్‌తో కూడిన ఉచిత శిక్షణ ఇప్పించాలని కెవిపిఎస్ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి సోమవారం లేఖ రాశారు. జిల్లాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనుల కోసం విశాఖపట్నం లేదా విజయవాడలో ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. సిఎం చంద్రబాబు మెగా డిఎస్‌సిపై తొలి సంతకం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రూప్-1, 2తోపాటు ఇతర ఉద్యోగ నియామకాలను ప్రకటించాలని కోరారు.

నిమ్మగడ్డ ప్రసాద్‌కు హైకోర్టులో చుక్కెదురు

- వాన్‌పిక్ నిందితుల జాబితా నుంచి పేరు తొలగించేందుకు కోర్టు నిరాకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగన్ అక్రమాస్తుల కేసుతో సంబంధం ఉన్న వాన్‌పిక్ కేసులో నిందితుడు, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో నిందితుల జాబితా నుంచి తన పేరు తొలగించాలని నిమ్మగడ్డ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

క్వాష్ పిటిషన్‌పై సోమవారం సిజె బెంచ్ ముందు ఇరుపక్షాల న్యాయవాదులు వాదనలు వినిపించారు. వాన్‌పిక్ కేసుతో తనకు సంబంధంలేదని, నిందితుల జాబితా నుంచి తన పేరు తొలగించాలని నిమ్మగడ్డ తరుపున అడ్వకేట్ వాదనలు వినిపించారు. రెండు వైపుల వాదనలు విన్న న్యాయమూర్తి...నిందితుల జాబితా నుంచి నిమ్మగడ్డ ప్రసాద్‌ను తొలగించేందుకు నిరాకరిస్తూ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేశారు. అయితే, వాన్‌పిక్ కేసు నుంచి తొలగించాలని కోరుతూ సిబిఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ వేసుకోవడానికి నిమ్మగడ్డకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఒకవేళ నిమ్మగడ్డ డిశ్చార్జి పిటిషన్ వేస్తే హైకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని సిబిఐ కోర్టుకు హైకోర్టు సూచించింది.

బాలిక హత్యపై ఆందోళనలు

- రాంబిల్లిలో విద్యార్థుల రాస్తారోకో

ప్రజాశక్తి- రాంబిల్లి, నర్సీపట్నం టౌన్ (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెంలో మైనర్ బాలిక దర్శినిని అతి కిరాతకంగా కత్తితో నరికి చంపిన సురేష్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాంబిల్లి మండల కేంద్రంలో విద్యార్థులు సోమవారం రాస్తారోకో చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ మాట్లాడుతూ నిందితుడిని మూడు రోజులైనా పోలీసులు పట్టుకోలేకపోవడం దారుణమన్నారు. నర్సీపట్నం, యలమంచిలి ప్రాంతాల్లో ఎస్‌ఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా చోట్ల ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు గీతా కృష్ణ, ఐద్వా జిల్లా నాయకులు సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం నివారణకు పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోవడం వల్లే బాలికలు, మహిళలపై దాడులు, హత్యలు, హింస పెరుగుతున్నాయన్నారు.

రాంబిల్లిలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన ఆందోళన చేపట్టిన విద్యార్థులు

బాధిత కుటుంబానికి పరామర్శ

కొప్పుగుండుపాలెంలోని బాధిత కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు గెడ్డం ఉమ పరామర్శించారు. దారుణ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. డ్రగ్స్, పోక్సో కేసుల్లో బెయిల్‌పై విడుదలైన వారి పట్ల పోలీసులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ఉంచాలని కేసలి అప్పారావు అన్నారు. రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేలా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఇందిరా దేవి పాల్గొన్నారు.

నర్స్ పై మతిస్థిమితం లేని రోగి దాడి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

మతిస్థిమితం సరిగ్గా లేని ఓ రోగి నర్స్‌పై దాడి చేసి గాయపరచిన ఘటన ఆదివారం రాత్రి తిరుపతి రుయా ఆస్పత్రిలో చోటుచేసుకుంది. వైద్యుల కథనం మేరకు.. మదనపల్లి రాజా నగర్‌కు చెందిన దుర్గాప్రసాద్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కుటుంబ సభ్యులు ఆయనను శుక్రవారం తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగంలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. పురుగుల మందు తీవ్రత, మూడ్రోజులుగా మందులు వాడడం వల్ల దుర్గాప్రసాద్‌కి మానసిక పరిస్థితి సరిగా లేకుండా పోయింది. ఇరిటేషన్‌కు గురై పక్కనే రోగులకు వైద్య సేవలు అందిస్తున్న నర్సు యశోదపై దాడి చేశాడు. సెలైన్ స్టాండ్‌తో వెనకనుంచి కొట్టడంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. వైద్యులు స్పందించి ఆమెకు వెంటనే చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రోగిని అదుపులోకి తీసుకున్నారు. మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇలా వ్యవహరించాడని, ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని తేలడంతో పోలీసులు ఎలాంటి కేసూ నమోదు చేయలేదు. ఆ రోగిని వైద్యులు ప్రత్యేక గదిలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై రుయా సిబ్బంది తమకు భద్రత కల్పించాలంటూ సోమవారం ఆందోళనకు దిగారు.

వైఎస్‌ఆర్ ఆశయ సాధన కోసం కృషి : సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం వైసిపి కృషి చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం వైఎస్‌ఆర్ 75వ జయంతిని రాష్ట్రంలో వైసిపి ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులు పెద్దయెత్తున రక్తదానం, పేదలకు వస్త్రాల పంపిణీ, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ, రహదారుల పక్కన మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి జోగి రమేష్, నాయకులు నారమల్లి పద్మజ తదితరులు వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. వైఎస్‌ఆర్ ఆశయ సాధన కోసం వైఎస్ జగన్ ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన బాటలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిలదీద్దామన్నారు.

జాప్యం తగదు

- వెంటనే విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ రైల్వే జోన్ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.నర్సింగరావు డిమాండ్ చేశారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల కాలంలో విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే చేయకపోవడం విచారకరమన్నారు. విశాఖకు రైల్వే జోన్ కేటాయించామని కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల నుంచి పదే పదే ప్రకటనలు చేస్తోంది తప్ప పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. ఒఎస్‌డిని నియమించినప్పటికీ అసలు రైల్వే జోన్ పనులు చేయించే జనరల్ మేనేజర్‌ను నేటికీ నియమించలేదని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించలేదని బిజెపి నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ఆరిలోవ వద్ద స్థలం కేటాయించిందని వైసిపి నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారన్నారు. కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత ఈ అంశంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్ మొదటి డిపిఆర్‌లో విశాఖ రైల్వే స్టేషన్ చుట్టూ రైల్వే జోన్‌కు కావాల్సిన సుమారు 25 ఎకరాల భూములున్నాయని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ నగరం నడిబొడ్డున ఉన్న రైల్వే స్థలాలను అమ్ముకోవాలనే దురుద్దేశంతోనే బిజెపి నాయకులు ఆరిలోవలో రైల్వే జోన్ పెట్టాలనే వాదన చేస్తున్నారన్నారు. బిజెపి నాయకుల వాదనను సిపిఎం ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళి ప్రధానిని కలిసినప్పుడు చర్చించిన రాష్ట్ర సమస్యల్లో స్టీల్‌ప్లాంట్, విశాఖ రైల్వేజోన్‌లకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రశ్నించారు. దేశంలో రైల్వే జోన్లు ఉన్నచోటే రైల్వే డివిజన్ కార్యాలయాలు కూడా ఉన్నాయన్నారు. విశాఖ రైల్వే డివిజన్‌ను విజయవాడకు తరలించే రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. విశాఖ రైల్వే డివిజన్‌ను విశాఖలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. రైల్వే కూడలిగా ఉన్నా జోన్ కార్యాలయం లేనందున విశాఖలోని ప్రధాన పరిశ్రమలైన విశాఖ స్టీల్, విశాఖ పోర్టు, బెల్ లాంటి పరిశ్రమలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతిరోజూ రావాల్సిన కనీసం ఎనిమిది రేక్‌లకు బదులు ఇటీవల రెండు రేక్‌లు మాత్రమే వస్తున్నాయన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

గంజాయి రహితంగా రాష్ట్రం

- ఈ దిశగా అధికారులు కృషి చేయాలి : మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి- సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని తన క్యాంపు కార్యాలయంలో పోలీసు శాఖ సిఐలు, ఎస్‌ఐలు, ఎస్‌ఇబి అధికారులతో సోమవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు, గిరిజన పాంతాల నుంచి అక్రమంగా తరలివస్తున్న గంజాయిని అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠమైన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లల్లో మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాలని తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో సాలూరు రూరల్, టౌన్ సిఐలు, ఎస్‌ఇబి, ప్రోహిబిషన్ అధికారులు పాల్గొన్నారు.

ఫలితాలను విడుదల చేస్తున్న తాత్కాలిక రిజిస్ట్రార్ సంధ్య కోలే తదితరులు

ఎపి పిసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య కోర్సులు బిపిఇడి, యుజిడిపిఇడిలలో ప్రవేశాలకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఎపి పిసెట్) 2024 ఫలితాలను సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోలే విడుదల చేశారు. ఈ సందర్భంగా పిసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. జాన్సన్ మాట్లాడుతూ.. జూన్ 24 నుంచి 27 వరకు నిర్వహించిన పరీక్షలకు 1641 మంది ధరఖాస్తు చేసుకోగా, 1124 మంది హాజరయ్యారని వారిలో 784 మంది పురుషులు, 340 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారన్నారు. 1064 మంది అంటే 95.11 శాతం అర్హత సాధించారని తెలిపారు. అభ్యర్థులు ఎపి పిసెట్ వెబ్‌సైట్ నుంచి ర్యాంక్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ప్రొఫెసర్ జాన్సన్ మాట్లాడుతూ..ఉన్నత విద్యామండలి ఆదేశానుసారం త్వరలో ప్రవేశాల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ పిసెట్ కన్వీనర్ డాక్టర్ డి .సూర్యనారాయణ, వ్యాయామ విద్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

- తల్లితో కలిసి వేర్వేరుగా నివాళులర్పించిన జగన్, షర్మిల

ప్రజాశక్తి-వేంపల్లె

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం వైఎస్‌ఆర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వైఎస్‌ఆర్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయలోని వైఎస్‌ఆర్ సమాధి వద్ద తల్లి విజయమ్మతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. అక్కడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో చివరి రోజు పులివెందుల నుండి జగన్, ఆయన భార్య వైఎస్ భారతి, ఇతర కటుంబ సభ్యులతో ఇడుపులపాయకు వచ్చారు. విజయమ్మతో పాటు ఘాట్ వద్ద వారు ప్రార్థనలు చేసి వైఎస్‌ఆర్ విగ్రహనికి పూల మాలలతో నివాళు లర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన వైసిపి కార్యకర్తలు, నాయకులను జగన్ పలకరించారు. కడపకు బయలుదేరి వెళ్లారు. జగన్ వెంట వైఎస్ సుధీకర్‌రెడ్డి, కడప ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, అరకు ఎంపి తనూజా రాణి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, గోవింద్‌రెడ్డి, రమేష్ యాదవ్ ఉన్నారు.

మాజీ సిఎం జగన్ ఘాట్ వద్ద నుండి వెళ్లిన తర్వాత పిసిసి అధ్యక్షులు షర్మిల తన భర్త అనిల్ కుమార్, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియా, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డితో కలిసి వైఎస్‌ఆర్ ఘాట్ వద్దకు విచ్చేశారు. విజయమ్మతో కలిసి షర్మిల ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సమీపంలోని వైఎస్‌ఆర్ విగ్రహనికి నివాళు లర్పించారు. అనంతరం షర్మిల విలేకరులతో మాట్లాడుతూ వైఎస్‌ఆర్ ఒక డైనమిక్ లీడర్ అన్నారు. నాయకుడు అంటే ఎలా ఉండాలో నిరూపించిన నాయకుడు వైఎస్‌ఆర్ అని పేర్కొన్నారు. గొప్ప పరిపాలన అందించారని అన్నారు.

సామ్‌సంగ్ కార్మికుల భారీ సమ్మె

- వేతనాల పెంపునకు ఆందోళన

సియోల్ : గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్‌లో కార్మికులు భారీ సమ్మెకు దిగారు. మెరుగైన వేతనం కోసం సోమవారం మూడు రోజుల సమ్మెను ప్రారంభించారు. సామ్‌సంగ్ ప్రధాన కార్యాలయం సమీపంలో వర్షంలోనూ 3,000 మంది పైగా సిబ్బంది ర్యాలీకి హాజరయ్యారు. ఉద్యోగుల వేతన పెంపు, బోనసుల విధానంలో మార్పులు, సెలవుల విషయంలో ఆ కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా ఆందోళనలు చేస్తోంది. కాగా.. సామ్‌సంగ్ 55 ఏళ్ల చరిత్రలోనే తొలిసారిగా గత నెల జూన్‌లో ఒక్క రోజు సమ్మె జరిగింది. దక్షిణ కొరియాలోని సియోల్‌కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని సామ్‌సంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల తాజాగా వేలాది మంది కార్మికులు నిరసనలో పాల్గొన్నారు. ఆ కంపెనీ యూనియన్లలో దాదాపు 30వేల మందికి పైగా కార్మికులతో నేషనల్ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ అతిపెద్దది.భారీ సమ్మెతో కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి తమ డిమాండ్‌లను చేర్చడానికి ఈ వాకౌట్‌ను చేపట్టామని యూనియన్ ప్రెసిడెంట్ సన్ వూ మోక్ తెలిపారు. సంస్థలోని మొత్తం ఉద్యోగులకు మూల వేతనంలో 3 శాతం పెంపు, అదనపు సెలవులు కోరుతున్నామన్నారు. బోనస్ విధానంలో తాము సమానత్వాన్ని కోరుకుంటున్నా మన్నారు. సంఘటిత కార్మికులకు వార్షిక సెలవులతో పాటు బోనస్ విధానంలోనూ మార్పులు తేవాలని డిమాండ్ చేస్తున్నారు. జులై 10 వరకు ఆందోళనలు కొనసాగించనున్నట్లు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ లీ హ్యూన్ తెలిపారు. సామ్‌సంగ్ యాజమాన్యం తమ ప్రతిపాదనలను పరిష్కరించకపోతే మరిన్ని సమ్మెలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కంటెయినర్‌ను ఢీకొన్న కారు

- ముగ్గురు దుర్మరణం
- ఇద్దరు పరిస్థితి విషమం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం లక్ష్మీనగర్ వద్ద రాజమండ్రి - గుండుగొలను హైవేపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటెయినర్ లారీని వెనుక నుంచి కారు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భీమవరానికి చెందిన బొమ్మా నారాయణరావు, బొమ్మా కమలాదేవి (52), తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి శివార్లలోని రాజవోలు గ్రామానికి చెందిన వారి కుమార్తె రాచాబత్తుని భాగ్యశ్రీ (28), మనవళ్లు రాచాబత్తుని నాగనితిన్ కుమార్ (4), రాచాబత్తుని శ్రీనాగషణ్ముఖ్‌తో కలిసి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. తిరిగి ఆదివారం రాత్రి వీరంతా కారులో బయలుదేరారు. నారాయణరావు పని నిమిత్తం విజయవాడలో దిగిపోయారు. మిగిలిన వారు రాజవోలు వస్తుండగా ద్వారకాతిరుమల మండలం లక్ష్మీనగర్ వద్ద హైవేపై రోడ్డు పక్కన ఆగిఉన్న కంటెయినర్ లారీని కారు బలంగా ఢీకొంది. ఈ క్రమంలో కమలాదేవి, భాగ్యశ్రీ, నాగ నితిన్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన నాగషణ్ముక్, డ్రైవర్ దుర్గా వంశీని చికిత్స నిమిత్తం ఆశ్రమ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ద్వారకాతిరుమల ఎస్‌ఐ సతీష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. భాగ్యశ్రీ హైదరాబాదులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది..

జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య

న్యూఢిల్లీ : ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ యాప్ జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య చోటు చేసుకుంది. సోమవారం ఉదయం ఆ యాప్‌లో పెట్టిన స్టాక్ ఆర్డర్లు ఎగ్జిక్యూట్ కాలేదని ఖాతాదారులు ఫిర్యాదు చేశారు. తిరిగి కనీసం రద్దు చేసుకోవాలని ప్రయత్నించినప్పటికీ డబ్బు వాపస్ తీసుకోవడానికి వీలు లేకుండా పోయిందని వాపోయారు. ఆర్డర్ ప్రాసెసింగ్‌లో ఉన్నందున డబ్బు ఉపసంహరించుకోలేరని యాప్‌లో సమాచారం రావడంతో ఖాతాదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వినియోగదారులు వారి అసహనాన్ని స్క్రీన్ షాట్లతో సోషల్ మీడియాలో పోస్టింగ్ చేశారు.

ఆస్తుల పంపిణీలో రాష్ట్రానికి అన్యాయం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తయినా ఆస్తుల పంపిణీలో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరగలేదని, వేల కోట్ల రూపాయలు ఆస్తులు రావాల్సి ఉంది.' అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపిణీ, ఇతర సమస్యలు, పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో గ్రామాల విలీన సమస్యల పరిష్కారానికి సహృద్భావ వాతావరణంలో చర్చలు జరగాలని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాల్సి ఉందని పేర్కొన్నారు. విభజన తర్వాత ఆదాయ వనరులు ఎక్కువగా ఉన్న తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతోందని, వనరులు లేని ఆంధ్రప్రదేశ్ వెనుకబడుతోందని వివరించారు. విభజన హామీలను సాధించుకోవడం ద్వారానే రాష్ట్రంలోని 26 జిల్లాలు అభివృద్ధి చెందుతాయని, వీటి సాధనకు ఎవరితో అయినా కలిసి పనిచేయడానికి తాము సిద్ధమని తెలిపారు. ఆంధ్రాకు ప్రత్యేక హోదాతో పాటు వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ సాధించుకోవాల్సి ఉందన్నారు. ఇటీవల కేంద్రంతో జరిపిన చర్చల్లో రాజధాని, రింగురోడ్లు, ఇతర అంశాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చర్చించిందని, కీలకమైన విభజన హామీలపై చర్చించకపోవడం తమను అసంతృప్తికి గురిచేసిందని అన్నారు.

హెచ్‌సిఎల్‌టెక్ బాస్ రోష్నీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

బెంగళూరు : ఐటి సేవల సంస్థ హెచ్‌సిఎల్‌టెక్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రాకు ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారం దక్కింది. సోమవారం "చెవలియర్ డి లా లెజియన్ 'హానూర్" (నైట్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ హానర్)ను ఆమెకు ప్రదానం చేశారు. ఈ అవార్డును ఢిల్లీలో ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుడి తరపున భారత ఫ్రాన్స్ రాయబారి థియరీ మాథౌ అందజేశారు. "ఈ గౌరవాన్ని అందుకోవడం నా అదృష్టం. ఇది భారత్, ఫ్రాన్స్‌ల మధ్య వ్యూహాత్మక సంబంధాన్ని నొక్కి చెబుతుంది. హెచ్‌సిఎల్‌టెక్ ఫ్రాన్స్‌లో దీర్ఘకాల ఉనికిని కలిగి ఉంది. ఫ్రెంచ్ వ్యాపారాల డిజిటల్ పరివర్తనకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము" అని రోష్ని నాడార్ పేర్కొన్నారు.

ఐటిసి ఆశీర్వాద్ నుంచి స్వాస్తి నెయ్యి

హైదరాబాద్ : ప్రముఖ ఎఫ్‌ఎంసిజి బ్రాండ్ ఐటిసి తక్కువ కొలెస్ట్రాల్‌తో కొత్తగా ఆశీర్వాద్ స్వాస్తి నెయ్యిని విడుదల చేసినట్లు తెలిపింది. మంచి సువాసన, రుచితో పాటు సాధారణ ఆవు నెయ్యి కంటే 90 శాతం తక్కువ కొలెస్ట్రాల్‌తో ఇది లభిస్తుందని ఆ కంపెనీ మార్కెటింగ్ హెడ్ అభిషేక్ మెహరోత్ర తెలిపారు. ఆరోగ్యానికి సంబంధించిన కొలెస్ట్రాల్ ఆందోళనలు కలిగిన వినియోగదారులు తమకు ఇష్టమైన వంటకాల్లోనూ దీన్ని ఉపయోగించ వచ్చన్నారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి ఆధునిక ప్రక్రియను వినియోగించామన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రుణాలు ప్రియం

- వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ : దిగ్గజ ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తమ రుణగ్రహీతలపై భారం మోపింది. రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్ఆర్) బెంచ్‌మార్క్‌ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఇది వరకు 9.05 శాతం నుంచి 9.40శాతం మధ్య ఉన్న వడ్డీ రేట్లు తాజాగా మరో 0.10 శాతం పెరగనున్నాయి. సవరించిన కొత్త వడ్డీ రేట్లు జులై 8 నుంచి అమల్లోకి వచ్చాయని వెల్లడించింది. దీంతో గృహ, వాహన, రిటైల్ రుణ వాయిదాల చెల్లింపులు భారం కానున్నాయి.

పంటల బీమాపై అలసత్వం ఆసక్తి చూపని ఇన్సూరెన్స్ కంపెనీలు

న్యూఢిల్లీ : 2023-24లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకం కింద రైతుల పంటలకు బీమా సౌకర్యం కల్పించేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు ఆసక్తి చూపలేదు. వ్యవసాయ రంగంలో బీమా కవరేజిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ ఇన్సూరెన్స్ కంపెనీలు ముందుకు రావడం లేదు. 2022-23లో ఇన్సూరెన్స్ కంపెనీలు రూ.32,011 కోట్ల మేర రైతుల పంటలకు బీమా పూచీకత్తు ఇచ్చాయి. అయితే 2023-24లో అది రూ.30,677 కోట్లకు...అంటే 4.17% తగ్గిపోయింది. వరదలు, అసాధారణ వర్షాలు, వడగాల్పుల కారణంగా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయినప్పటికీ బీమా కంపెనీలు కనికరించలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పంటల బీమా ప్రీమియం పూచీకత్తు 8.66% పెరిగి రూ.29,465 కోట్లకు చేరింది. అయితే 2023-24లో బీమా కంపెనీల పూచీకత్తు తగ్గడానికి ప్రధాన కారణం ప్రభుత్వ ఆధ్వర్యంలోని వ్యవసాయ బీమా కంపెనీ (ఏఐసీ) ప్రీమియం ఆదాయ పూచీకత్తును 32%కి తగ్గించడమే. 2022-23లో రూ.14,619 కోట్లుగా ఉన్న ఈ హామీ గత సంవత్సరం రూ.9,890 కోట్లకు తగ్గిపోయింది. దేశంలో పంటల బీమా కల్పిస్తున్న కంపెనీలలో ఏఐసీ పెద్దది. ఏఐసీతో పాటు న్యూ ఇండియా అస్యూరెన్స్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, ఎస్‌బీఐ జనరల్ కంపెనీలు కూడా గత సంవత్సరం పంటల బీమా మొత్తాన్ని తగ్గించాయి. ఈ నాలుగు కంపెనీలు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ రంగంలోని ఓరియంటల్ ఇన్సూరెన్స్ రూ.8.94 కోట్ల మేరకు మాత్రమే పంటల బీమా కవరేజి కల్పించింది. గత ఆర్థిక సంవత్సరం రైతులకు కష్టాలు, కన్నీళ్లనే మిగిల్చింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఇది ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసింది.

వ్యాధుల విజృంభణ

- ప్రబలుతున్న డయేరియా • వారం రోజుల్లో 67 కేసులు నమోదు
- పెరుగుతున్న మలేరియా, డెంగీ బాధితులు
- అపారిశుధ్య పరిస్థితులు, కలుషిత నీరే కారణం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా డయేరియా కేసుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. వీటితోపాటు మలేరియా, డెంగీ చుట్టుముడుతున్నాయి. వ్యాధుల బారిన పడుతున్న వారితో ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. అధికారికంగా నమోదవుతున్నా కేసులు తక్కువగానే కనిపిస్తున్నా, అనధికారికంగా కేసుల సంఖ్య ఎక్కువగానే ఉంది. పంచాయతీలకు ప్రభుత్వం డబ్బులు విదిలించకపోవడంతో పారిశుధ్య పనులు సక్రమంగా లేక వ్యాధులు ప్రబలడానికి దారితీస్తోంది.

కోటబొమ్మాళి సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న కెజిబివి విద్యార్థినులు (ఫైల్ ఫోటో)

శ్రీకాకుళం జిల్లాలో ఈ సీజన్‌లో సాధారణంగా డెంగీ, మలేరియా కేసులు నమోదయ్యే పరిస్థితి ఉండగా, ఈసారి మాత్రం డయేరియా ప్రబలంగా బెంబేలెత్తిస్తోంది. జులై మొదటి వారం రోజుల్లోనే ఏకంగా 67 కేసులు నమోదవ్వడంతో వ్యాధి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య ఎక్కువవుతోంది. గ్రామాల్లో పిహెచ్‌సిలు, ప్రయివేట్ క్లినిక్‌లకు డయేరియా బాధితుల తాకిడి ఎక్కువగా కనిపిస్తోంది. వ్యాధుల బారిన పడుతున్న వారిలో వసతిగృహ విద్యార్థులూ ఉన్నారు. కోటబొమ్మాళి కెజిబివి స్కూలుకు చెందిన 20 మంది విద్యార్థినులు ఈ నెల ఏడో తేదీన వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల్లో చేరారు. గత నెల 27న శ్రీకాకుళం నగరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో తొమ్మిది మంది విద్యార్థులు డయేరియా బారిన పడడంతో వారికి శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రిలో చికిత్స అందించారు. అతిసార సోకి మరణాలూ సంభవిస్తున్నా అధికారికంగా నమోదు కావడం లేదు. గ్రామంలో ముఖ్యమైన నాయకుడో, పేరున్న వ్యక్తి చనిపోతేనే వెలుగులోకి వస్తున్నాయి. ఆమదాలవలస మండలం దన్నానపేటకు చెందిన బిపిని సన్యాసిరావు అకస్మాత్తుగా అతిసార లక్షణాలతో బాధపడుతూ శ్రీకాకుళంలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల ఏడో తేదీన మరణించారు.

పెరుగుతున్న డెంగీ కేసులు

జిల్లాలో రెండు నెలలుగా డెంగీ కేసులు క్రమేణా పెరుగుతున్నాయి. ప్రభుత్వశాఖల్లో నమోదైన లెక్కల ప్రకారం జులై మొదటి వారంలోనే రెండు కేసులు వెలుగు చూశాయి. జూన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. ప్రయివేట్ ఆస్పత్రుల్లో చేరుతున్న వారు వందల్లోనే ఉన్నారు. డెంగీ లక్షణాలు ఉన్నా జ్వరం పేరుతోనే చికిత్స చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, టెక్కలిలోని జిల్లా కేంద్రాస్పత్రిలోనే డెంగీ సంబంధించిన ఎలిసా పరీక్షలు నిర్వహించాలని పక్కాగా ఆదేశాలు ఉన్నా.. ప్రయివేట్ ఆస్పత్రులు, లేబొరేటరీల్లో అనధికారికంగా ర్యాపిడ్ కిట్‌లతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. జ్వరంతో వస్తున్న వారికి కిట్ టెస్టులు చేసి డెంగీ సోకినట్లుగా బాధిత కుటుంబాలను బెదిరిస్తున్నారు.

వ్యాధుల నియంత్రణకు చర్యలు

జిల్లాలో ప్రబలుతున్న డయేరియా, డెంగీ, మలేరియా వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. స్టాప్ డయేరియా కార్యక్రమం ఆధారంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రై డే అమలు జరిగేలా చూస్తున్నాం. జనావాసాల్లో దోమల మందు పిచికారీ చేయాలని సిబ్బందికి సూచించాం. అన్ని పిహెచ్‌సిల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాం.

- బొడ్డేపల్లి మీనాక్షి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ చిత్తూరు 8వ అదనపు జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. 2017లో బైరెడ్డిపల్లి మండలంలో జరిగిన హత్య కేసులో ముద్దాయి ఎం.శ్రీనివాసులు, శీనప్పకు జీవిత ఖైదు విధిస్తూ జడ్జి శ్రీదేవి సోమవారం తీర్పునిచ్చారు. కేసు వివరాల మేరకు.. బైరెడ్డిపల్లి మండలం కుప్పనపల్లె గ్రామంలో కాపురముంటున్న బి.సీనప్పకు ఇద్దరు భార్యలు. తన రెండవ భార్య సుజాతమ్మతో ముద్దాయి ఎం.శ్రీనివాసులు, ఎ.శీనప్పకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది తెలిసిన బి.సీనప్ప భార్య సుజాతమ్మను మందలించే వాడు. ఇది తెలుసుకున్న ముద్దాయి ఎలాగైనా బి.సీనప్పను చంపాలని నిర్ణయించుకున్నాడు. మే 16 2017న బి.సీనప్ప ఒంటరిగా పొలం పనికి వెళ్లడం తెలుసుకున్న ముద్దాయి అక్కడకు వెళ్లి అతనితో గొడవపెట్టుకుని పక్కనే ఉన్న బైరవస్వామి గుడి వద్దకు తీసుకెళ్లి అతని గొంతుకు దారం బిగించి ఊపిరి ఆడనివ్వకుండా చంపేసి అక్కడ నుండి వెళ్లిపోయాడు. సీనప్ప తమ్ముడు వెంకటరమణ మే 17 2017న ఫిర్యాదు చేశాడు. అప్పటి బైరెడ్డిపల్లి ఎస్ఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 02-03-2018న ముద్దాయి శ్రీనివాసులు, శీనప్ప విచారించగా తానే హత్య చేశానని ఒప్పుకోవడంతో అతనిని అరెస్ట్ చేసి దర్యాప్తు నిమిత్తం రిమాండ్‌కు పంపించారు. సదరు కేసు విచారణ పూర్తి కావడంతో సోమవారం తీర్పు ఇవ్వడం జరిగింది. నిందితుడికి జీవిత ఖైదు, రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

మలయనూరులో ఉద్రిక్తత

ప్రజాశక్తి -కుందుర్పి

అనంతపురం జిల్లా కుందుర్పి మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో సోమవారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టిడిపి గెలుపొందిన సందర్భంగా ఈ గ్రామంలో గత 20 రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సమయంలో వైసిపి, టిడిపి మద్దతుదారుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వైసిపి మద్దతుదారుడు లక్ష్మీకాంత గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో ఆయన్ను పరామర్శించడానికి సోమవారం అనంతపురం మాజీ ఎంపీ రంగయ్య ఆ గ్రామానికి బయలుదేరారు. తమ గ్రామంలో మాజీ ఎంపీ రావడానికి వీల్లేదంటూ తెలుగుదేశం శ్రేణులు గ్రామశివారులో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ నాగరాజు, పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఇరు వర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి బాగాలేదని ఈ సమయంలో అక్కడికి వెళ్లడం మంచిది కాదంటూ మాజీ ఎంపీకి తెలిపారు. అయినా ఆయన వెళ్లేందుకు ప్రయత్నించడంతో బలవంతంగా ఆయన్ను అడ్డుకుని కళ్యాణదుర్గం తరలించారు. అక్కడ ఆయన్ను గృహ నిర్బంధం చేశారు. కాగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయ వివాదాలు నెలకొనడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణకూ తావులేకుండా చూడాలని మలయనూరు గ్రామస్తులు పోలీసులను కోరారు.

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు): **మెస్సర్స్ హనుమశ్రీ ఇండస్ట్రీస్, ప్రొ: శ్రీ కేశినేని ఆంజనేయులు,** డి.నెం.9-210, లక్ష్మీ రైస్‌మిల్ ప్రక్కన, అంగలకుదురు, తెనాలి మండలం, గుంటూరు జిల్లా. **2.కుమారి కేశినేని జ్యోతి (ప్రొప్రయిటర్ సోదరి),** డి.నెం.32-7-6, ఆలపాటివారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా-522201. **3.కుమారి కేశినేని జ్యోతి (ప్రొప్రయిటర్ సోదరి),** డి.నెం.32-7-6, ఆలపాటివారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా-522201. **4.శ్రీ కేశినేని రవికుమార్,** డి.నెం.32-7-6, ఆలపాటివారి వీధి, సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా-522201.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి కుమారి కేశినేని జ్యోతి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.15-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.25-04-2022** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.15-01-2022 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి మండలం, సమీప డి.నెం.31-7-29/ఎ, తెనాలి సర్వే నెం.132/2, సుల్తానాబాద్, తెనాలి గ్రామం (తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా)లో ఉన్న 260 చ॥గ॥ల ఓపెన్ ల్యాండ్ కుమారి కేశినేని జ్యోతి (సేల్ డీడ్ నెం.158/2004) గారికి చెందినది. మొత్తం ఆస్తినకు **హద్దులు: తూర్పు:** ఇన్నమూరి యోగేశ్వరమ్మ గారికి చెందిన స్థలం-40'-0", **దక్షిణం:** కన్నెగంటి ఆంజనేయులు మరియు ఇతరులకు చెందిన స్థలం 59'-7", **పడమర:** డొంక 38'-4", **ఉత్తరం:** తూనుగుంట్ల శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి 59'-8".

తేది : 02.07.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు): **శ్రీ కూచిపూడి ప్రసాద రావు, తండ్రి: విజయబాబు,** చిరునామా: డోర్ నెం.11-76, నంది వెలుగు, తెనాలి, కొత్తపేట, ఆం.ప్ర-522303. **2.శ్రీ కూచిపూడి ప్రసాద రావు, తండ్రి: విజయబాబు,** చిరునామా: డోర్ నెం.11-76, నంది వెలుగు, తెనాలి, కొత్తపేట, ఆం.ప్ర-522306.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి కూచిపూడి ప్రసాదరావు గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.12-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.31-01-2022** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.12-04-2021 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి 1: గుంటూరు జిల్లా, మంగళగిరి, పెదవడ్లపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.277/సి3, రాయల్ రెసిడెన్సీ, 2వ అంతస్థు, ఫ్లాట్ నెం.ఎస్ఈ 1, ప్లింత్ ఏరియా 1486.25 చ॥అ॥ మరియు 70 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా స్థలంలో గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎస్ఈ 1 నకు **హద్దులు: తూర్పు:** 40.00 అ॥ పంచాయితీ రోడ్డు, **పడమర:** సంగా లక్ష్మీకాంతం ఆస్తి, **ఉత్తరం:** మంగళగిరి ఆర్&బి రోడ్డు, **దక్షిణం:** సంగా సాంబశివరావు ఆస్తి. సేల్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం.433/2020, తేది: 24.01.2020. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. కోఆర్డినేట్స్: 16.412610, 80.604375

తేది : 28.06.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు): **మెస్సర్స్ శమంత గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్,** ప్రొ: శ్రీమతి గోపాలం పుష్పావతి, సర్వే నెం.172/2, గోపాలంవారిపాలెం, హెచ్/ఓ రాజపేట (జిపి), చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **హామీదారు: శ్రీమతి గోపాలం పుష్పావతి, భర్త: మల్లేశ్వర రావు,** డి.నెం. 29/1, గోపాలంవారిపాలెం, రాజపేట శివారు, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి మెస్సర్స్ శమంత గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.02-05-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.06-07-2023** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.02-05-2023 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

1.పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, రాజపేట గ్రామ పంచాయితీ శివారు, గోపాలంవారి పాలెం, ఆర్.ఎస్.నెం.172-2 వద్ద **రూ.1,14,65,475.00 (అక్షరాల ఒక కోటి పద్నాలుగు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)** విలువ గల ప్లాంట్ & మెషినరీ **మెస్సర్స్ శమంత గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్** పేరున గలదు.

2.పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, రాజపేట గ్రామ పంచాయితీ శివారు, గోపాలంవారిపాలెం, సర్వే నెం.172-2లోని ఎ.1.34 సెంట్లలో ఫ్యాక్టరీ స్థలం (రిజిష్టర్ సేల్ డీడ్ నెం.6265/2018, తేది: 20.09.2018) **హద్దులు: తూర్పు:** సర్కారు డొంక, **పడమర:** శ్రీ మాలెంపాటి నరసింహారావు భూమి, **ఉత్తరం:** శ్రీ మాలెంపాటి రామచంద్ర రావు ఇతరుల భూమి, **దక్షిణం:** శ్రీమతి పచ్చా వాణి భూమి.

తేది : 06.07.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు): **1) శ్రీ షేక్ అమీర్‌వలీ (ఋణగ్రహీత), తండ్రి. మస్తాన్ వలీ, చిరునామా :** ఫ్లాట్ నెం.201, శ్రీ శారదా టవర్స్, 5వ లేన్, సీతారామనగర్, గుంటూరు-522001. **2) శ్రీమతి షేక్ మస్తాన్‌బీ లేటు (హామీదారు), భర్త. షేక్ అమీర్‌వలీ,** ఫ్లాట్ నెం.201, శ్రీ శారదా టవర్స్, 5వ లేన్, సీతారామనగర్, గుంటూరు-522001.

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి శ్రీ షేక్ అమీర్ వలీ బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.09-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.27-08-2021 & 10-12-2021** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-06-2021 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి :
గుంటూరు-522001, సీతారామనగర్, 5వ లైన్, దగ్గరలో గల డోర్ నెం.8-22-24, గుంటూరు యొక్క డి.నెం.439-బి, శ్రీ శారదా టవర్స్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.201 వద్ద గల ప్లింత్ ఏరియా 1248.00 చ॥అ॥లు (అవిభాజ్యమైన వాటా 59.87 చ॥గ॥లు) నివాసయోగ్యమైన ఫ్లాట్ 3బిహెచ్‌కె కలదు. **అమ్మకం దస్తావేజు నెం.249/2017, తేది.16.01.2017** ప్రకారం **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
కో-ఆర్డినేట్స్ : 16.27896, 80.37884

తేది : 28.06.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : 1) **మెస్సర్స్ జాస్మిన్ ఇండస్ట్రీస్,** డి.నెం.6-14-27, 14/1 లైన్, అరండల్‌పేట, గుంటూరు-522002 **2. ప్రొప్రయిటర్ : శ్రీమతి గండూరి మేరీ హెలెన్, కేరాఫ్ ప్రసాద్ రావు,** డి.నెం.6-14-27,14/1 లైన్, అరండల్‌పేట, గుంటూరు-522002 **3.శ్రీమతి గండూరి సోనీ ప్రియ, భర్త : కిషోర్ కుమార్,** డి.నెం.5-39, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు. **4. శ్రీ ఎస్తాల కిషోర్ కుమార్, తండ్రి : సీతయ్య,** డి.నెం.5-39, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంక్ వారికి శ్రీమతి గండూరి మేరీ హెలెన్ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.14-08-2021** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-04-2021 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి :
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, అరండల్‌పేట, టౌన్ సర్వే నెం.75, బ్లాకు నెం.2, మున్సిపల్ పాత వార్డు నెం.3, క్రొత్త వార్డు నెం.3, 14వ లేన్, పాత అసెస్‌మెంట్ నెం.10027, క్రొత్త అసెస్‌మెంట్ నెం.43883, డి.నెం.6-14-27 వద్ద 250 చ.గ.లు విస్తీర్ణం గల శ్రీమతి గండూరి మేరీ హెలెన్ గారికి చెందిన రెసిడెన్షియల్ ఇంటి ఆస్థి నకు **హద్దులు : తూర్పు :** యల్లంపల్లి లూకా గారి ఆస్తి, **పడమర :** కొప్పెర హనుమంతు గారి ఇంటి ఆస్తి, **ఉత్తరం :** అరండల్‌పేట మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** నర్రావుల సుబ్బయ్య గారి ఇంటి స్థలము.

తేది : 02.07.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు): **1) శ్రీమతి గోపిశెట్టి మహాలక్ష్మీ (ఋణగ్రహీత), భర్త. జి. శ్రీనివాస్,** ఫ్లాట్ నెం.101, నారాయణాద్రి టవర్స్, మట్టం బజార్, మోర్రిస్‌పేట, తెనాలి-522202. **2) శ్రీ గోపిశెట్టి శ్రీనివాస్ (హామీదారు), తండ్రి. భాస్కర రావు,** ఫ్లాట్ నెం.101, నారాయణాద్రి టవర్స్, మట్టం బజార్, మోర్రిస్‌పేట, తెనాలి-522202.

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి శ్రీ గోపిశెట్టి మహాలక్ష్మీ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-03-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.20-06-2023** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06-03-2023 నందు** సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి :
గుంటూరు జిల్లా, తెనాలి, మోర్రిస్‌పేట, నారాయణాద్రి టవర్స్ దగ్గర, మట్టం బజార్, డోర్ నెం.14-40-52 వద్ద గల విస్తీర్ణం 121.10 చ॥గ॥లులోని నివాసయోగ్యమైన భూమి & ఆర్‌సిసి భవనం **శ్రీమతి గోపిశెట్టి మహాలక్ష్మి గారికి** చెందినది. **హద్దులు : తూర్పు :** పొన్నూరు వెంకట భాస్కర నారాయణ రావు గారి ఇంటి గోడ కొంతవరకు & శ్రీ గుర్రం కృష్ణ మూర్తి గారికి చెందిన స్థలం కొంతవరకు - 37.00", **పడమర :** ఆకురాతి నరేష్ గారి ఇల్లు - 39.6", **ఉత్తరం :** శ్రీ మద్దు కృష్ణమూర్తి & ఇతరులకు చెందిన ఇంటి గోడ - 28-00", **దక్షిణం :** ఉమ్మడి బజార్ - 9.00".
కో-ఆర్డినేట్స్ : 16.2312002, 80.6436932
అమ్మకం దస్తావేజు నెం.826/2015, తేది: 03.02.2015

తేది : 29.06.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి,
విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001 యొక్క అధికృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ పొట్టి చిన్న వెంకట సాంబశివరావు,** తండ్రి : శ్రీ పెద్ద రాములు, డి.నెం. 5-177, సన్నిధివారి వీధి, హెడ్ పోస్టాఫీస్, వినుకొండ, పల్నాడు జిల్లా, ఎపి - 522647. **2) శ్రీమతి పొట్టి మెహర్ సుజాత,** భర్త : శ్రీ పొట్టి చిన్న వెంకట సాంబశివరావు, డి.నెం. 5-177, సన్నిధివారి వీధి, హెడ్ పోస్టాఫీస్, వినుకొండ, పల్నాడు జిల్లా, ఎపి - 522647 వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 23,77,641.08/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయి ఎనిమిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 08-06-2023 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 04-07-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 23,77,641.08/-** (అక్షరాలా ఇరవై మూడు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయి ఎనిమిది పైసలు మాత్రమే)మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ & సబ్ డిస్ట్రిక్ట్, పోస్టాఫీస్ వీధి, బోసు బొమ్మ సెంటర్, సన్నిధివారి వీధి, సర్వే నెం. 390/1బి7, డోర్ నెం. 15-42, 15-44 (పాత డి.నెం. 15-38, 15-39) వద్ద 49.88 చ॥గ॥లు లేదా 41.705 చ॥మీ॥ల విస్తీర్ణంలో నిర్మించిన నివాస ఇల్లు అందలి గ్రౌండ్, ఫస్ట్ & సెంకడ్ ఫ్లోర్స్. **హద్దులు : ఉత్తరం :** అన్నపూర్ణ సత్రం కొట్టు - 23.0 అ॥, **దక్షిణం :** ఖజ్జాయం కృష్ణయ్య గారి ఇల్లు - 22.9 అ॥, **తూర్పు :** టంగుటూరి సత్యనారాయణ గారి ఇల్లు - 19.8 అ॥, **పడమర :** మున్సిపల్ సిమెంట్ రోడ్డు - 19.7 అ॥,

తేది : 04-07-2024 — అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి. -520001.
Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదార్లు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : **1. శ్రీమతి షేక్ నజ్బీన్, భర్త : అబ్దుల్ రషీద్,** ఫ్లాట్ నెం.303, డి.నెం.381, 2వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు-522006. **2. అబ్దుల్ రషీద్ తండ్రి : సిలార్,** ఫ్లాట్ నం.303, డి.నెం.381, 2వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు-522006. **3. శ్రీ షేక్ సర్వేష్ అహ్మద్, తండ్రి : అబ్దుల్ రషీద్,** ఫ్లాట్ నం.303, డి.నెం.381, 2వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, పెద్దపలకలూరు, గుంటూరు-522006

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంక్ వారికి శ్రీమతి షేక్ నజ్బీన్ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.02-01-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.17-04-2019** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి.బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంకుకు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

